


# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 20 నవంబరు 2025 పేజీలు 8

# ఏసీబీ హడల్...!

- అధికారులకు వణుకు పుట్టిస్తున్న ఏసీబీ వరుస దాడులు
- అవినీతి అధికారులే టార్గెట్
- గొప్యంగా ఉంచిన వనపర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ తనిఖీల వివరాలు
- వనపర్తిలో ఏసీబీ అధికారులు మకాం వేసినట్లు వినికిడి

**జి**ల్లాలో ఏశాఖ చూసినా ఏమున్నది గర్వకారణం ఎందు వెతికినా అవినీతేకలదు అన్నరీతీలో కొంతమంది అధికారులు వ్యవహరించటం విశేషం. గత ఆరు రోజుల నుంచి వనపర్తి జిల్లాలో ఏసీబీ అధికారులు అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఏసీబీ అధికారుల వరుస దాడులతో అధికారులకు వణుకు పుట్టిస్తున్నది. చిరుద్యోగులే కాదు పెద్దస్థాయిలో ఉన్న అధికారులను సైతం వదలనంటోంది ఏసీబీ. ఉన్నతాధికారి అయినా.. సామాన్య ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడితే అంతే సంగతులం టూ చేతల్లో చూపిస్తోంది.అవినీతి అధికారుల విషయంలో ఏసీబీ దూకుడుతో సరికొత్త గుబులు స్టార్ట్ అయింది.వనపర్తి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు కార్యాలయానికి తాళం వేసి రాత్రి వరకు సోదాలు చేశారు. మంగళవారం గోపాల్ పేటలో విద్యుత్ ఏఈ రూ. 20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.దీంతో అధికారుల్లో గుబులు మొదలైంది. ఏసీబి అధికారులు వనపర్తి జిల్లాలోనే మకాం వేసినట్లు తెలుస్తోంది.

**– సూర్య, వనపర్తి ప్రతినిధి**



వనపర్తి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు (ఫైల్ )

**అధికారుల్లో ఆందోళన..** జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అవినీతి అధికారులను టార్గెట్ చేస్తూ ఏసీబీ నిఘా పెంచడంతో అధికారుల్లో ఆందోళన కలుగుతోంది. ఏసీబీ అధికారుల వరుసదాడులు జరుగుతున్నట్లు ప్రచారం నెలకొనడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. ఏసీబీ అధికారుల దాడులతో ఒక్కసారిగా ఉలిక్కి పడుతున్నారు. ఇటీవల జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ,విద్యుత్ శాఖలో ఏసీబీ సోదాలు జరగడం.. ఒక విద్యుత్ ఏఈ పట్టుబడటంతో మిగితాశాఖ ఉద్యోగులు అప్రమత్తమ య్యారు. జిల్లా రవాణా శాఖ అధికారులు ముందుగానే అప్రమత్తమయినట్లు తెలిసింది.

**గొప్యంగా ఉంచిన వనపర్తి సబ్ రిజిస్టార్ కార్యాలయ తనిఖీల వివరాలు..** అవినీతికి అడ్డాగా మారిందని వనపర్తి సబ్ రిజిస్టార్ కార్యాలయం, సదరు జిల్లా అధికారి నివాసంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి అర్ధ రాత్రి వరకు ఏసీబి డీఎస్పీ. బాలకృష్ణ ఆధ్వర్యంలో 2 సిఐలు, 8మంది సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. డాక్యుమెంట్ రైటర్స్ తో పాటు.. కార్యాలయంలో పనిచేసే అధికారులు, సిబ్బంది పనితీరుపై పిర్యాదులు అందాయి.దీంతో ఏసీబీ అధికారులు కార్యాలయానికి



గోపాల్ పేటలో రూ. 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ ఏఈ (ఫైల్

# ఇందిరమ్మ చీరల పంపిణీ విజయవంతం చేయాలి

## - కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి పేరిట "ఇందిరా మహిళశక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావులతో కలిసి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభు త్వం మహిళలను కోటీశ్వరు లుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని అన్నారు.18 సం లు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళ శక్తి చీరల ను పంపిణీ చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రతి గ్రామంలోని మహిళలకు చీరల పంపిణీ జరగాల న్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో అందరూ ప్రజాప్రతినిధులకుసమాచారం అందించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫెరెన్స్‌లో మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకుకోటి ఇందిరమ్మ చీరలపంపిణీని ప్రారంభించుకున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ

మిగతా 2లో

# పాస్ బుక్ లేని అభ్యర్థుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ సంతోష్





**గద్వాల ప్రతినిధి సూర్యన్యూస్:** భూభారతి క్రిందదరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, తక్షణ పరిష్కారం పొందే విధంగా జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. అలంపూర్ మండలంలోని ఉట్కూర్ గ్రామంలోని 151 సర్వే భూభారతి కింద పట్టు పాస్ బుక్ లేని సమస్యతో దరఖాస్తు చేసిన స్థానికులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పూర్తి వివరాలను సమగ్రంగా కలెక్టర్ కి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ప్రకారం, పాస్ బుక్ లేని అభ్యర్థుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతిదరఖాస్తు పూర్వ రికార్డ్స్, సర్వేడాక్యుమెంట్లు, ఫీల్డ్‌సర్వే ఆధారంగా తేల్చి, పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూభారతి కింద ఈ ప్రక్రియల్లో న్యాయపరమైన విధానం, పారదర్శకత, మరియు సమగ్రత కలిగి ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల,రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

## - రాష్ట్రఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య ప్రతినిధులతో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పై సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టరేట్ నుండి రాష్ట్రఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్కు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం, ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒకప్రత్యేక అధికారిని నియమించాలి, నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మహిళా సంఘాలతో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను సుస్థిర ఆర్థిక వ్యాపారస్తులను తయారు చేయాలని ఉద్దేశంతోనే స్వయం సహాయక సంఘాల సభ్యులకు అనేక రకాల పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు రూపాయి రూపాయి కష్టపడి కూడబెట్టిన డబ్బును అనవసర ఖర్చులకు పెట్టకుండా, అవసరం ఉన్నప్పుడు మాత్రమే



ఉపయోగించాలి, అలా చేస్తే అప్పుల భారంలో పడకుండా ఉంటారు అని చెప్పారు. ముఖ్యంగా మహిళలు కూడబెట్టుకున్న సంపదలను పిల్లల చదువుల పేరట ప్రైవేటు పాఠశాలలకు తన పిల్లలను చదివిస్తూ సంవత్సరానికి లక్ష రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారని గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో నిష్ణాతులైన ఉపాధ్యాయుల సమక్షంలో విద్యాబోధన జరుగుతుందని మహిళా సంఘాలు గ్రామీణ మహిళలకు చైతన్యం పరిచి, ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లల్ని చేర్చే విధంగా చూడాలని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా పెట్రోల్ బంకులు, ఆర్టీసీలో బస్సులు, వివిధ వ్యాపార సంస్థల్లో రాణించేలా ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని మహిళలు అందిపుచ్చుకొని తమ వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా రాణించాలని, ఖర్చు చేసేటప్పుడు తెలివిగా ఆలోచన చేసి ఖర్చు చేయాలని మంత్రి ఈ సందర్భంగా మహిళా సంఘాలకు సూచించారు. ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే కాకుండా సామాజికంగా కూడా

మిగతా 2లో

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక



**మాగనూర్ సూర్యన్యూస్:** రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగంలో క్రికెట్ పోటీలకు మండల జడ్పీ హైస్కూల్ విద్యార్థి సిద్దార్థ ఎంపికైనట్లు ఎంఈఓ మురళీధర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న సిద్దార్థ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అండర్ 14 విభాగంలో నవంబర్ 14,15 తేదీలో మక్తల్ పట్టణంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్నెలలో భద్రాచలంలో జరిగే అండర్ 14 క్రికెట్ పోటీలో విద్యార్థి పాల్గొనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ మురళీధర్ రెడ్డి, డీఈఓ గోవిందరాజులు విద్యార్థి సిద్దార్థను అభినందించిరాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల విద్యాధికారి విద్యార్థికి ఒక క్రికెట్ కిట్టును అందజేస్తానన్నారు. జిల్లా యూత్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి వేంకటేష్, పాఠశాల బృందం, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏసీబీ హడల్...!

(మొదటిపేజీ తరువాయి)

చేరుకోగా.. చాలా మంది డాక్యుమెంట్ రైటర్స్ షాపులు మూసుకొని వెళ్లారు.అధికారుల సోదాల్లో డాక్యుమెంట్ రైటర్స్, అటెండర్, ఒక జూనియర్ అసిస్టెంట్ నుంచి నగదు గుర్తినట్లు తెలుస్తోంది.వనపర్తి సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ రెడ్డి నివాసం జడ్చర్లలోనూ, స్థానిక సరస్వతి నగర్ కాలనీలోని ఆయన ఇంటిలోనూ తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా చేసిన డ్యాక్యుమెంట్ల వివరాలు, ఇతర సోదాల్లో బయట పడ్డ వివరాలు ఇంతవరకు వెల్లడించకుండా గోప్యంగా ఉంచారు. ఇందులో అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**జిల్లాలో చోటు చేసుకున్న సంఘటనలు :** 2024, మే31న కొత్తకోట మండలం పాలెం శివారులో సీఎంఆర్ రెస్టారెంట్ కు డీటీఆర్, ఎల్టీ లైన్ ఏర్పాటుకు ఎస్ఈ, డీఈఈ,ఏఈ ముగ్గురు కలిసి పెద్ద మొత్తంలో డిమాండ్ చేసి రూ. 19వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కారు. 2025, ఏప్రిల్ 23న ఖిల్లఘనపురం మండలం శివారులో నిర్మాణంలో ఓ రైస్ మిల్లుకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అదే మండలానికి చెందిన ఏఈ రూ. 20వేలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయం సమీపంలో రూ. 10వేలు తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయాడు. తాజాగా మంగళవారం గోపాల్ పేటకు చెందిన ఓ రైతు ట్రాన్స్ఫార్మర్ కోసం విద్యుత్ ఏఈ.హర్షవర్ధన్ రెడ్డిని కలవగా మంజూరు కోసం రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు.అయితే సదరు రైతు రూ.40 వేలు ఇవ్వడానికి ఒప్పందం చేసుకొని,మొదటగా రూ.20 వేల రూపాయలు ట్రాన్స్ఫార్మర్ మంజూరు అయిన ఇష్టానని చెప్పాడు. సదరు రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించి.. పథకం ప్రకారం మొదటి విడతగా రూ.20వేలు విద్యుత్ ఏఈ. హర్షవర్ధన్ రెడ్డికి ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## మహిళల అభ్యున్నతే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

ప్రగతి పథంలో పయనించేలా సమాఖ్యలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఉచితంగా డ్రెస్ కోడ్ మాదిరిగా తెలంగాణ ప్రభుత్వం సిరిసిల్లలో చేనేత కార్మికులతో రూపొందించిన చీరలను పంపిణీ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతోనే మహిళలకు వివిధ రకాల వ్యాపార రంగాల్లో రాణించేలా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నాగర్కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా 1,68,104 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా" మహిళ ల ఉన్నతి, తెలంగాణ ప్రగతి" పేరుతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని రూపొందించిన ఉచితచీరలపంపిణీని సమర్థవంతంగా నిర్వర్తించేందుకు అధికారులు సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిస్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒకప్రత్యేక అధికారిని రూపొందించి ప్రతి నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధుల సమక్షంలో చీరల పంపిణీ సమర్థవంతంగా నిర్వర్తించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి పారదర్శకంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటుందని, ఎలాంటి విమర్శలు, పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ అయ్యేలా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ప్రతి మహిళకు చీరలు అందించే రానున్న సంక్షేమ పథకాల లబ్ధికి చేకూరేలా సహాయ సహకారాలు అందుతాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం





**మాగనూర్ సూర్య న్యూస్ :** పవిత్రమైన కార్తీక మాసం పురస్కరించుకొని మండలంలోని నేరేడగం గ్రామంలో శ్రీ సిద్ధ లింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠంలో బుధవారం కార్తీక దీపోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నైవేద్యాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని భక్తులు,మహిళలు విశేషంగా దీపాలను వెలిగించారు. ఆలయం పరిసర ప్రాంతం దీపాలకాంతుల్లో వైభవోపేతంగా సర్వాంగ సుందరంగా కనిపించింది. పంచమసిద్ధ లింగ మహాస్వాముల వారు మాట్లాడుతూ ఈ పుణ్యమైన ఆర్థిక మహోత్సవంలో ప్రతి ఒక్క భక్తులు దీపాలు వెలిగించాలన్నారు. అదేవిధంగా ఈ పుణ్యమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద అందరూ కూడా తమ ఇంటిలో ఉదయం తల స్నానం చేసుకొని దేవుని దగ్గర ఈ పుణ్యమైన కార్తీక మాసంలో శివునికి అత్యంత విశిష్టమైన రోజని, ఈ మాసంలో దీపాలు వెలిగించి జీవితంలో ఉన్న అంధకారాన్ని రూపుమాపు కోవాలన్నారు. కర్ణాటక రాష్ట్రం గుర్మిత్కల్ శాసనసభ్యులు శరణ గౌడ్, మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రెహమాన్ రెడ్డి, మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు బి కొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మక్తల్ మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కే ఎల్లారెడ్డి, మక్తల్ సీఐ రామ్ లాల్, మాగనూరు మండల ఎస్సై అశోక్ బాబు, మక్తల్ తాలూకా టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, సర్వ బిజెపి నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ గ్రామ పెద్దలు యువకులు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా 'ఐజ' వంతెన : పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు!

### - మాజీ.ఎంఆర్పీఎస్ నాయకులు రాజు మాదిగ



**ఐజ సూర్యన్యూస్:** ఆలంపూర్నియోజకవర్గంలోని అయిజ పట్టణ కేంద్రంలో, రాయచూరు నుండి కర్నూలుకు వెళ్లే అత్యంత కీలకమైన అంతర్రాష్ట్రీయ రహదారిపై ఉన్న వంతెన (బ్రిడ్జి) పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నా, దాని మరమ్మత్తులు లేదా కొత్త నిర్మాణంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు సోయి లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంఆర్పీఎస్ నాయకులు, ఎంఎస్పీ జిల్లా నాయకులు రాజు మాదిగ ఈ బ్రిడ్జి దుస్థితిని నిరసిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వంతెన నిర్మాణం జరిగి కొన్ని శతాబ్దాలు గడిచిందని, దాదాపు పది, ఇరవై ఏళ్లుగా ఇది అత్యంత ప్రమాదకరంగా మారిందని ఆయన తెలిపారు. వాహనదారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వంతెన దిగువన నీరు పోవడానికి ఇబ్బందికరంగా మారడం వల్ల వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు కూడా నీటిలో మునిగిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అనేకసార్లు వంతెనకు గండిపడినా, పోలీసులు, మున్సిపాలిటీ అధికారులు కేవలం అరకొర పనులతో తాత్కాలికంగా కాలం వెలదీస్తున్నారు తప్ప, శాశ్వత పరిష్కారం చూపడంలో తమనిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని రాజు మాదిగ ఆరోపించారు. ప్రమాదకరంగా మారిన ఈ వంతెన నిర్మాణం చేపట్టాలని చుట్టుపక్కల ప్రజలతో పాటు, ఈ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేలకు, ప్రతిపక్ష నాయకులకు పలుమార్లు వి న్నవించారు. అయినప్పటికీ, ఈబ్రిడ్జి నిర్మించాలన్న సోయి ప్రజాప్రతినిధుల్లో లేకపోవడం సిగ్గుచేటు అని ఆయన తీవ్రంగా విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు కానీ, స్థానిక శాసనసభ్యుల నాయకులు కానీ ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకుని, నూతన వంతెన నిర్మాణం త్వరగా ప్రారంభించాలని రాజు మాదిగ డిమాండ్ చేశారు.లేదంటే, త్వరలోనే తమ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజల మద్దతుతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని, ఈ జాతీయ రహదారిపై ధర్నాకు దిగుతామని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు.

## ఇసుక టిప్పర్ పట్టివేతలో బిగ్ ట్విస్ట్ : అధికారుల తీరుపై పలు విమర్శలు





**కల్వకుర్తి సూర్యన్యూస్:** ఇసుకటిప్పర్ పట్టివేతలో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నాగర్ కర్నూల్ వైపు నుండి ఓ ఇసుక టిప్పర్ ఇసుక లోడుతో కల్వకుర్తి సమీపంలో గల తిరుపతి హై వే పక్కనుండి వెల్దండవైపు వెళుతుంది. మార్గమధ్యంలో తిరుపతి హై వే బ్రిడ్జి వద్ద టిప్పర్ రిపేరుకు గురైంది. సమాచారం తెలుసుకున్న స్థానిక విలేకరులు అక్కడికి చేరుకొని మైనింగ్ , పోలీస్, రవాణా, రెవిన్యూ శాఖల అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అధికారులు ఇసుక టిప్పర్ ను పరిశీలించారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించడమే కాకుండా రవాణా చేసేందుకు పూర్తి పత్రాలు కూడా సక్రమంగా లేవని అధికారులు నిర్ధారించినట్లు తెలిసింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. అసలు కథ ఇక్కడే మలుపు తిరిగింది. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించాల్సిన అధికారులు ఆ దిశగా ఆలోచించకుండా ఎవరికివారుగా అక్కడినుండి మెల్లగా జారుకున్నట్లు సమాచారం, ఇదే అదనుగా భావించిన టిప్పర్ యజమాని మరమ్మత్తుల అనంతరం అక్కడి నుండి టిప్పర్ ను తీసుకువెళ్లడం గమనార్హం. అధికారులు టిప్పర్ యజమానితో కుమ్మక్కై గుట్టుచప్పుడు కాకుండా టిప్పర్ ను అక్కడి నుండి వెళ్లిపోయేలా సహకరించినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంపై తహసీల్దార్ కు ఫోన్ లో సమాచారం అందిస్తే తనకేమీ సంబంధం లేనట్లుగా దాటవేశారు, టిప్పర్ వెళ్లిపోయిన విషయంపై చరవానిలో అధికారులను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.... అక్రమాలను అరికట్టాల్సిన అధికారులు ఇలా అక్రమాలకు ప్రోత్సహించడం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకోవడం గమనార్హం.

## ఇందిరమ్మ చీరల పంపిణీ విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సంప్రదాయం అని, ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇంది రమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీనియోజకవర్గానికి ఒకప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతిపేరిట ఇందిరా మహిళా శక్తి చీరలపంపిణీకార్యక్రమం నిర్వహించాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా మహిళలనే బస్సులకు నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు అందజేయడం జరిగిందన్నారు. స్కూల్స్లో యూనిఫాం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామని, దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని చెప్పారు. రూ. 554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించామని, అలాగే మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేశామన్నారు. పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు ఆర్జించేలా చేశామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్స్, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తుచేశారు. స్వయంసహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని అదేవిధంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని, అలాగే మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు.వీసీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు.జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్, శ్రీను, డిఆర్డిఏ మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, అన్ని మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**- విద్యాశాఖ మేలుకోవాలి**
**- ఏఐఎస్ఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా సమితి**



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో చాలా పాఠశాలలు గుర్తింపు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలలపై తక్షణమేచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చర్య తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలుమార్లు ఎంఈఓ, డిఈఓ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అన్నారు.పట్టణంలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న అనుమతి లేని ప్లే స్కూళ్ళ పై కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీటి పైన తక్షణమే డిఈఓ చర్యలు తీసుకోని యెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇక ముందు వచ్చే ప్రైవేట్ పాఠశాలలు కూడా అన్ని అనుమతులతోనే పాఠశాల నిర్వహించుకోవాలని అన్నారు.పట్టణంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజుల నోటిస్ బోర్డులో పెట్టకుండా నడిపిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వీటిపై తక్షణమే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రాజశేఖర్ ,లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు శేఖర్, సుదర్శన్, వెంకటేష్ పాల్గొన్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో వరి ధాన్యం పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. బుధవారం మండలంలో ఉన్న ఇబ్రహీంనగర్, పెర్కివిడు గ్రామపంచాయతీలోని వరి కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో ఉన్న వరిధాన్యం పండించిన రైతులు వారి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ ,రవి నాయక్, సంపత్ కుమార్ ,రామస్వామి,పి శేఖర్ ,వై పవన్ గౌడ్, అఖిల్ నాయక్ ,మడుగు వెంకటయ్య, బాలు గౌడ్, సతీష్, సీఈఓ శ్రీరామ్, సొసైటీ సిబ్బంది భాస్కర్, మంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ కాలు ఏర్పాటు కు 1.25 లక్షలు ఎల్వోసి మంజూరు



**రేవల్లి (ఏదుల)సూర్య న్యూస్ :** ఏదుల మండలం చెన్నారం గ్రామానికి చెందిన మద్గం అనురాధ కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్య కారణాలతో తన కుడి కాలును తీసివేశారు. ఆమె కృత్రిమ కాలు అమర్చుకోవడానికి డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న చెన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశిలా రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మెఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో ఎమ్మెల్యే బాధితురాలికి కృత్రిమ కాలు కొనుగోలు నిమిత్తం రూ. 1.25లక్షల గల ఎల్వోసి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి, సత్య శిలా రెడ్డి, గుంటి సురేందర్, కురువ పర్వతాలు, శ్రీనివాస్ రెడ్డి,రవి, రామచందర్ లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుకు కన్నీరు మిగిల్చిన ఉల్లి పంట

**- అధిక వర్షాలు తగ్గిన ధరలకు రైతు కన్నీరు**
**- పంట కొత్త ఖర్చు భరించలేక గొర్లకు ఇచ్చిన రైతు**
**- పంట నష్ట భీమా ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలి**





**చిన్నంబావి సూర్య న్యూస్:** ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదనే సామెతకు విరుధంగా ఇప్పుడు ఉల్లి రైతుకు కంట తడి పెట్టిస్తోంది.ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధర లేక తల్లడిల్లుతున్నారు. చేతికందిన పంటను కోసి విక్రయించుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. నాలుగు నెలలు కష్టపడి పంట పండిస్తే పెట్టుబడి మాట దేవుడెరుగు.. కనీసం కూలీ డబ్బులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లి గడ్డలను కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోడంతో రైతులే సొంతంగా ఆటోలు బాడుగకు తీసుకుని ఊరూరా అమ్ముతున్నారు. వందకిలోల ఉల్లి బస్తాను రూ.100, 200లకే ఇచ్చేస్తున్నారు. మరికొందరు పంటను పొలంలోనే వదిలివేస్తున్నారు. పంట పండించినా ప్రయోజనం లేకపోగా భూమి చదును చేసేందుకు రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉల్లి పంటను దారిన వెళ్ళేవాళ్ళు తీసుకు వెళ్తున్నారు అదేవిధంగా గొర్రెలకు, మేకలకు రైతులు వదిలేస్తున్నారు. చిన్నంబావి మండలం ఉల్లి రైతుల తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి అప్పుల ఊబిలో కూరుకు పోయమంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతి కొచ్చిన పంటను వదిలేసి.. ట్రాక్టర్తో దున్ని వేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.



కూలీలు కూడా గిట్టుబాటు కాదని వదిలేసాను : నాలుగు ఎకరాల్లో ఉల్లి సాగుకు దాదాపు 3.25 లక్షలు ఖర్చు చేశా పంట బాగానే ఉన్నా ధరలు లేక కూలీలకు కూడా గిట్టుబాటు కాదని గొర్రెలకు, మేకలకు పంటను వదిలేశానని కంటతడి పెట్టుకున్న రైతు ప్రభుత్వమే తనను ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రైతు జిన్ను మల్లయ్య మియ్యాపూరం గ్రామం

## ఘనంగా భారత రత్న, మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి

**- పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**అచ్చంపేట సూర్య న్యూస్ :** భారతరత్న ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అచ్చంపేట పట్టణంలో దివంగత నేత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమంలో జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చేసిన టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి ఘన స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్,ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, దర్గా కమిటీ చైర్మన్ రఫీ విజయ డైరీ చైర్మన్ నర్సాయా యాదవ్ మాజీ ఎంపీపీ రామనాథం,మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, వెంకట్ రెడ్డి, పట్టణ నాయకులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, స్థానిక సీనియర్ నాయకులు వివిధ మండలాల నాయకులు, పార్టీ శ్రేణులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీ బూడిదైన పత్తి రైతును ఆదుకోవాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్**



**అమరచింత, సూర్య న్యూస్:** అమరచింత మండలంలోని కొంకనివానిపల్లి గ్రామంలో రంగాపూర్ శివారులో కౌలు రైతు దేవర్ల వెంకటన్న సాగుచేసిన పత్తి పంటను దగ్ధం చేసిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి. వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం కొంకనివాని పల్లెలో పత్తి పంట దగ్ధం సంఘటన విషయంలో రైతు సంఘం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఆరుగాలం శ్రమించి పత్తి పంట పండించి అక్కడే పత్తిని రెండు కుప్పలను కౌలు రైతు వేసుకున్నాడు. చేతికొచ్చిన పంటను కూలీలతో ఒకరికి రోజుకు500 రూపాయల చొప్పున ఇచ్చి పోగు చేసుకున్నాడు. కౌలు పెట్టుబడి దాదాపు 25 వేల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది ఆయన తెలిపారు.  గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి కౌలు రైతుకు నష్టదాయం చేసేటట్లు దుండగులు చేశారని వెంకటేష్ తెలిపారు. నష్టపోయిన రైతును ప్రభుత్వ అధికారులు, అగ్రికల్చర్ అధికారులు సందర్శించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు కష్టపడి పండించిన పంటలను ఎవరైనా ఈ పద్ధతికి పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఆ గ్రామ కౌలు రైతు దేవరపల్లి వెంకటన్నకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి. రాఘవేంద్ర, తెలంగాణ రైతు సంఘం అమరచింత మండల కార్యదర్శి అంజిరెడ్డి నాయకులు మహేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర  టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ రింగ్ బాల్ అసోసియేషన్  ఆధ్వర్యంలో ఈ నెల 19న మక్తల్ శ్రీ  సత్యసాయి మందిరంలో బాలబాలికలకు జిల్లా స్థాయి టెన్నికాయిట్ ఎంపికలను నిర్వహించి క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప  తెలిపారు. నారాయణపేట జిల్లాలోని బాల బాలికలు వందమంది ఈ పోటీలలో పాల్గొన్నారు అని ఆమె తెలిపారు. ఈ ఎంపికలను టెనికైట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ప్రారంభించారు.రాష్ట్రస్థాయి టెలికాయిట్ పోటీలకు ఎంపికైన బాల బాలికలు:-సమత కృష్ణవేణి చరిత్ర, అశ్విని, ఫైజా, అనూష, వైష్ణవి, మంజుల, మాళవిక, కేరళ స్కూల్ బిందు ధన్వాడ విశాల్, కార్తీక్ ,హరికృష్ణ ప్రసాద్, గౌతమ్, అజయ్, గురుచరణ్, ఎం. కార్తిక్, శ్రీకాంత్, రామ్ చరణ్, రమేష్ , వీరందరూ ఈ నెల 20 నుండి 21 వరకు హనుమకొండలో జరుగు రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనుటకు, ఈ నెల 19న తరలి వెళ్లినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు బి. భాస్కర్ శుభోదయ రాములు, పీఈటీలు దామోదర్ ,వెంకటేష్, రాధమ్మ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
20 నవంబరు 2025

## మత్స్య కార్మిక సంఘం నాలుగవ మహాసభల గోడపత్రిక విడుదల



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** కరీంనగర్ పట్టణంలో ఈ నెల 25,26 తేదీలలో జరగనున్న తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ, నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర గోడపత్రికలను మండల అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ పెబ్బేటి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ఈ మహాసభలు ముఖ్య వేదికగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల ఐక్యతకు ఈ మహాసభలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు గడ్డి గోపుల ఎల్లయ్య, పెబ్బేటి రాజశేఖర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ సన్నాహక సమావేశం



**ఆత్మకూర్/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు త్వరలో నిర్వహించే 15వ విడత ఉపాధి హామీ పథకం తనిఖీ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శులు గ్రామాలలో ఇదివరకు జరిగిన ఉపాధి హామీ పనుల వివరాలు పరిశీలించి ,రికార్డులో నమోదును పరిశీలించాలని సూచించారు.సంవత్సర కాలంలో జరిగిన ఉపాధి హామీ పథక పనులను ,నమోదు పరిశీలన చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీపాద, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి ,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం విజయభాస్కర్ రెడ్డి ,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనతో విద్యార్థులను ఉద్యమాలకు సిద్ధం చేస్తాం

### - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్




**అచ్చంపేట సూర్యన్యూస్:** శాస్త్రీయ ఆలోచనతో విద్యార్థులను ఉద్యమాలకు సిద్ధం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చినటువంటిహామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అని వారు అన్నారు. ఏదైతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేము అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధుల పైన విద్యా రంగానికి కేటాయిస్తామని చెప్పి విద్యార్థులు మోసం చేసింది అని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే భవిష్యత్తులో ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ప్రవీణ్, శివ, తరుణ్, విజయ్, తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

### - కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి సూర్యన్యూస్:** సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కల్వకుర్తి, చారగొండ మండల కు చెందిన 67 మంది లబ్ధిదారులకు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తుందన్నారు, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు, ఆర్టీసీకి నెలకు దాదాపు 330 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు, పేద ప్రజల కోసం 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు, నెలకు 1000 కోట్ల వరకు విద్యుత్ శాఖకు ప్రభుత్వము చెల్లిస్తుందన్నారు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నోరు అదుపు పెట్టుకొని మాట్లాడాలని మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి రేషన్ కార్డును అందించామని గుర్తు చేశారు, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు, పేద ప్రజల కోసం ఉచితంగా ఆరు కిలోల సన్నబియాన్ని అందించి పేదల కడుపు నింపుతున్నామన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రుజువు చేస్తున్నామన్నారు, ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదలాం చేయడమే తప్ప, ఇలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు, రైతన్నల సంక్షేమం కోసం 22వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు, ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ఓర్వలేక మనుగడ కోల్పోతామని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు, రాష్ట్రం అప్పుల్లో ఉన్న అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు, 2015లో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 1400 మంజూరు చేశామని అందులో 240 ఇండ్లు నిర్మించి అసంపూర్తిగా వదిలేశారన్నారు, ఎమ్మెల్యేగా గెలిచాక ఒక కోటి 50 లక్షలతో పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు, ఇటీవల పడిన వర్షాలకు డబల్ బెడ్ రూమ్ వద్ద నీళు నిలిచాయని దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు, ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మేము పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చింది నిజం కాదా అని అయన పేర్కొన్నారు, చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవ్ పలికారు. వంద పడకల ఆసుపత్రి





శిలాఫలకానికే పరిమితమైందని అన్ని నియోజకవర్గాల్లో ఆసుపత్రులు ప్రారంభమయ్యాయన్నారు, కల్వకుర్తిలో ఎందుకు వంద పడకల ఆసుపత్రి నిర్మించలేధో ప్రజలకు చెప్పాలన్నారు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంబడే 100 పడకల ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రి గా 46 కోట్ల రూపాయలు మంజూరు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, సోషల్ మీడియాలో అనవసరంగా విమర్శలు చేయడం మానుకోవాలని తనదైన శైలిలో విరుచుకుపడ్డారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టారని, విద్యతోనే కుటుంబాలు బాగుపడతాయన్నారు, మాదకద్రవ్యాలకు యువత బానిస కాకూడదని, తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమన్నారు, రానున్న ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మోదుగు పూర్ణ జనార్ధన్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, రమ కాంత్ రెడ్డి, జిల్లెల్ల రాములు, దామోదర్ గౌడ్, వెంకటయ్య యాదవ్, పర్వత్ రెడ్డి, దున్న సురేష్, మహిళలు, ఉన్నారు.

# శ్రమదానం చేసిన చైతన్య యువజన సంఘం

### - గ్రామానికి వచ్చే రహదారి ఇరువైపుల చెట్లు తొలగింపు

**రేవల్లి సూర్య న్యూస్ :** తలుపునూరు గ్రామం నుండి అటు తుడుకుర్తి,ఇటు రేవల్లి మండల కేంద్రానికి వెళ్లే ముఖ్య రహదారికి ఇరువైపుల భారీగా పెరిగిన ముళ్లకంపలు, పిచ్చి మొక్కల ను బుధవారం స్వచ్ఛందంగా తలుపునూరు చైతన్య యువజన సంఘం నాయకులు జెసిబి ద్వారా చెట్లను తొలగించారు. ఈ రహదారి పక్కన పెరిగిన ముళ్ల చెట్ల కారణంగా



వాహనదారులు, పాదాచారులకు ప్రయాణానికి చాలా సమస్య గా మారింది, ముఖ్యంగా రాత్రి వేళలో ఇవి మలుపుల వద్ద ప్రమాదా లకు కారణమవుతున్నాయి. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన చైతన్య యువజన సంఘం యువకులు ఎవరి సహాయం కోసం ఎదురు చూడకుండా, సంఘం పైసలతో జెసిబి ద్వారా చెట్లను తొలగించారు.వారు తమ వంతు శ్రమదానం చేసి గుంతలు పుడ్చారు. రోడ్డుకు ఇరువైపులా మరింత విశాలంగా మారి, ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యాభివృద్ధిపై శ్రద్ధ చూపాలి



### - వసతులు సౌకర్యాలు కచ్చితంగా ఉండాలి

**ఉండవెల్లి సూర్యన్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే చదివే పేద విద్యార్థులందరూ అన్ని రంగాల్లోనూ విద్యార్థి చెందాలని జోగులాంబ గద్వాల జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి అన్నారు. బుధవారం. అల్లంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి కళాశాల యందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలోనే సమస్యలు లేకుండా చూడాలని పెండింగ్ పనులు ఏమైనా ఉంటే పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారి కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతము నూటికి నూరు శాతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు వసతులు లేకపోతే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు ఎఫ్ వన్ ఎఫ్ టు ఎస్ఏ వన్ పరీక్షలు మార్కులను ఆన్లైన్లో నమోదు చేసి ప్రోగ్రెస్ పొందుపరచాలని వాడుకోరారు. జిల్లా విద్యాధి శాఖ సెక్టోరియల్ అధికారి అంపయ్య శాంతిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లంపూరు మానవపాడు ఉండవెల్లి మండలాల్లోని మండల విద్యాధికారులు అశోక్ కుమార్ శివ ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు ప్రథమిక ప్రతినికున్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

## వరి ఆర్ఎన్ఆర్ క్వింటాకు రూ.2,666

**నవాబుపేట్ సూర్య న్యూస్:** వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు బుధవారం వరి ఆర్ఎన్ఆర్ ధాన్యం 2,691బస్తాలు రావడం జరిగింది. క్విం టాకు గరిష్టంగా రూ.2,666ధర పలికినట్లు,క్వింటాకు కనిష్టంగా రూ.2,272 ధర లభించినట్లు, మొక్కజొన్న 7,760బస్తాలు వచ్చినట్లు,క్వింటాకు గరిష్టంగా రూ.1,952ధర పలకగా, క్వింటాకు కనిష్టంగా రూ.1,506ధర, మధ్య రకానికి క్వింటాకు రూ.1,612ధర లభించినట్లు,మార్కెట్ కార్యదర్శిరమేష్ కుమార్ తెలిపారు.

## ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులనీ ప్రశంసించిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి



**గద్వాలప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాగ్రంథాలయ సంస్థచైర్మన్ నీలి శ్రీనివాసులు ఆదేశాలతో శ్రీసంతాన వేణుగోపాలస్వామిఆలయ ప్రాంగణంలో విద్యార్థినిలకు ముగ్గుల పోటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, ముగ్గుల పోటీల్లోపాల్గొన్న విద్యార్థులు అందరినీ ప్రశంసించారు. విద్యార్థులు కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ స్కూల్ ఉపాధ్యాయులు, ప్రగతి విద్యానికేతన్ స్కూల్, కాకతీయ టెక్నో స్కూల్, విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్, శారద హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను ప్రజలు వినియోగించుకోవాలి : గ్రామీణ బ్యాంక్ మేనేజర్



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో మందోడ్డి గ్రామంలోగ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజకుమార్ బిక్షు ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అనారోగ్య కారణాల వల్ల మరణించిన తెలుగు వీరేశ్ అనే వ్యక్తికి సంబంధించిన పిఎంజెజెవై పథకం ద్వారా 2లక్షల రూపాయల చెక్కును నామిని అయిన అతనితల్లికీ అందచేశారు ఈ సందర్బంగా మేనేజర్ రాజకుమార్ భిక్షు మాట్లాడుతూ బ్యాంక్‌లో ఎఫ్‌డీ (ఫిక్స్‌డ్ డిపోజిట్) ద్వారా సిటిజన్‌కు 7.0%సినియర్ సిటిజన్‌కు 7.50%వడ్డీ 444రోజులకు వస్తుంది మరియు ఆర్‌డి ఖాతాలు కూడా బ్యాంక్ నందు తెరవబడును అని అన్నారు అలాగే ఫీల్డ్ ఆఫీసర్ మోహనరెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ నందు క్రాప్ లోన్లు సరైన సమయంలో రేణువల్ చేసుకోవాలని కోరారు ఈ సమావేశంలో గ్రామ పెద్దలు రైతులు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పత్తివేత: ధన్వాడ ఎస్సై రాజశేఖర్



**ధన్వాడ సూర్య న్యూస్:** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద మనిషోల వెంకట్ రాములు తండ్రి కథలప్ప, గోటూరు గ్రామం, ధన్వాడ మండలంకి చెందిన వ్యక్తి ధన్వాడ లో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ఈరోజు సాయంత్రం ధన్వాడ శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధన్వాడ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కర్రోళ్ల స్వప్న భాస్కర్



**గోపాలపేట సూర్య:** మండల కేంద్రానికి చెందిన ఆగము హేమలత అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో టైలర్ కుమార్ సంధ్యా నాయక్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఆర్గనైజర్ల మోసాలు ఆగేదెప్పుడు..?

- సబ్ ఆర్గనైజర్ల అప్పులకు రైతులపై దోపిడీ అన్యాయం
- ఆర్గనైజర్ల ఆగడాలపై మరో ఉద్యమ పోరాటానికి సిద్ధం
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** విత్తనపత్తిని పండించిన రైతులకు పేమెంట్ ఇవ్వకుండా ఆర్గనైజర్లు మరో కొత్త డ్రామాకు తెరలేపారని, పండించిన పంటకు పేమెంట్ ఇవ్వకుండా రైతులను మోసానికి గురిచేయడం సరికాదని ఆర్గనైజర్ల మూర?త్వపు తీరును మార్చుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని బాధిత విత్తనపత్తి రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ విత్తనపత్తిని పండించిన రైతులకు రావాల్సిన పేమెంటును సకాలంలో ఇవ్వకుండా ఆర్గనైజర్లు మరియు సబ్ ఆర్గనైజర్లు అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేయడమే కాక బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆర్గనైజర్ల తీరు ను మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు విత్తనపత్తిని పండించి అట్టి పంటను వారి మిల్లులకు అమ్మి నెలలు గడుస్తున్నా రైతులకు ఇవ్వాల్సిన మొత్తం పేమెంటు నలభై లక్షలకు పైగా డబ్బులు ఇవ్వకుండా ఆర్గనైజర్లు రైతులను తీవ్ర క్షోభకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ప్రధాన ఆర్గనైజర్లు ఐనా వీరన్న గౌడ్, ప్రభాకర్ రెడ్డి, జయవర్ధన్ రెడ్డి అనే ఆర్గనైజర్ల మిల్లుకి విత్తన పంటను అప్పగిస్తే నేటి వరకు రైతులకు పేమెంట్ ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రైతులకు రావాల్సిన పేమెంట్ ను ఇవ్వండని రైతులు అర్గనైజర్లను వారి ఇండ్ల దగ్గరకు వెళ్ళి అడిగితే మీ సబ్ ఆర్గనైజర్ మాకు అప్పు ఉన్నందుకు అమౌంట్ ఇవ్వడం కుదరని తేల్చి చెబుతున్నారని,ఇది సరైన పద్ధతి కాదని రైతుల కష్టాన్ని దోచుకోవడం దుర్మార్గమన్నారు. పంటను వేసుకున్న రైతుల పొలాలకు వెళ్లి మేము ప్రధాన ఆర్గనైజర్ల కంపెనీల నుండి గుమస్తాగా పనిచేస్తున్నాము మీ పంటను తనిఖీ చేయడానికి,పంటలు పరిశీలించడానికి వచ్చామని గుమస్తాలు ఆయా పొలాల్లో తిరిగి మరి ఇప్పుడు ఆ పంటలను పండించి ఆయా మిల్లులకు అప్పగించి రసీదులు పొంది ఉన్నా కూడా మాకేమి సంబంధం లేదన్నట్టుగా పేద రైతులను నయవంచనకు గురిచేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రధాన ఆర్గనైజర్లు మరియు సబ్ ఆర్గనైజర్ల మధ్య రైతులు నట్టేట మునుగుతున్నారని,రైతులపై జరుగుతున్న అన్యాయాలపై మొదటి నుంచి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నడిగడ్డలో పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటం చేస్తున్నామని అయినా ఆర్గనైజర్ల మోసాలను అరికట్టడంలో జిల్లా ఉన్నతాధికారులు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. నడిగడ్డ ప్రాంతంలో రైతులను తీవ్ర నష్టానికి గురి చేస్తున్నారని, రాజకీయ నాయకుల కు అధికారులు కొమ్ము కాయడం సరికాదని, రైతులను అన్యాయానికి గురిచేస్తున్న అర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతలో సీడ్ మాఫియా చేస్తున్న మోసాలపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున విత్తనపత్తి రైతుల కోసం త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసి మరో ఉద్యమ పోరాటానికి సిద్దమవుతామని పేర్కొన్నారు. మిమ్ములను తీసుకు వచ్చిన సబ్ ఆర్గనైజర్ తమకు అప్పు ఉన్నందున మేము మీ పంటను బాకీ కిందకు సరిచేసుకోవడం జరిగిందని ప్రధాన ఆర్గనైజర్లు అంటున్నారని మరి పంటను తీసుకు వచ్చి మీ మిల్లులో మీకు అప్పజెప్పామని సబ్ ఆర్గనైజర్ అప్పు విషయం పంట వేయక ముందే చెప్తే మీకు పంట వేసేవాళ్ళం కాదు కదా అని రైతులు ఈ సందర్భంగా వాపోయారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు మధు,రోషన్న లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల అనుభవం వెలకట్టలేనిది

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** వయోవృద్ధులు తమ జీవిత అనుభవంతో పిల్లలకు మంచి విషయాలు చెబుతుంటారని, వెలకట్టలేని ఆ విషయాలను పాటిస్తే ప్రతి ఒక్కరూ ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో, సీనియర్ సిటిజన్ ఫోరం సహకారంతో బుధవారం గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమంగా తగ్గుతోందని, ఈ పరిస్థితులకు కారణాలేంటో అధ్యయనం చేసి పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన అనేక చట్టాలు ఉన్నప్పటికీ ఏ తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇబ్బంది పెట్టాలని చూడరన్నారు. యువత భవిష్యత్తులో వృద్ధులు కాక తప్పదని తెలుసుకుంటే వారి తల్లిదండ్రులను తాము ఇప్పుడు బాగా చూసుకుంటేనే తమ పిల్లలు కూడా తమ బాగోగులు చూస్తారని తెలుసుకోవాలన్నారు. అనంతరం వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. అలాగే వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన సీనియర్ సిటిజన్స్‌ను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శంకర్, ఆర్డిఓ అలివేలు, జిల్లా సంక్షేమ అధికారిని సునంద, సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, సీనియర్ జర్నలిస్ట్ ముకుందా రావు, ఇండియన్ రెడ్ క్రాస్ సంఘం జిల్లా చైర్మన్ అయ్యపురెడ్డి, బ్రహ్మకుమారిస్ గద్వాల ప్రతినిధి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## లీగల్‌గా రిజిస్ట్రేషన్లు చేయడం లేదని ఓ న్యాయవాది మాట్లాడటం సిగ్గుచేటు

- 50ఏండ్లుగా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలందిస్తున్న డాక్యుమెంట్ రైటర్లు
- రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** డాక్యుమెంట్ రైటర్లు కట్ కాపీ పేస్టు చేస్తూ లీగల్ గా రిజిస్ట్రేషన్లు చేయడం లేదని ఓ న్యాయవాది అవగాహన లేకుండా మాట్లాడటం సిగ్గుచేటని రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ ఆరోపించారు. బుధవారం వనపర్తి పట్టణంలో వనపర్తి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వనపర్తి పట్టణంలోని డాక్యుమెంట్ రైటర్స్ దాదాపు 50 ఏండ్లుగా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలందిస్తూ జీవనోపాధి పొందుతున్నారని అన్నారు.నాడు పెన్నుతో రాసే డాక్యుమెంట్ల నుండి నేడు కంప్యూటర్ ద్వారా డాక్యుమెంట్ల వరకు అన్ని రకాల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అన్నారు.వనపర్తి పట్టణానికి చెందిన ఓ న్యాయవాది రిజిస్ట్రేషన్ చేయిస్తూ ప్రజల వద్ద అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నాడని మండిపడ్డారు.అనేక డాక్యుమెంట్లు తప్పులు రాస్తున్న కొన్ని బ్యాంకులు వారిని లీగల్ ఒపీనియన్ కొరకు నియమించుకున్నారని, ఇదే అవకాశాన్ని భావించి వేలాది డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు.35 మంది రైటర్లు రిజిస్ట్రేషన్ చేయించిన డాక్యుమెంట్స్‌కు బ్యాంక్‌లోన్ ఎలా వస్తున్నాయని, కోర్టులో ఎలా చెల్లుబాటు అవుతున్నాయని ప్రశ్నించారు.ఒక ఉన్నతమైన స్థానంలో ఉండి దాదాపు 250 కుటుంబాలు జీవనోపాధి పొందుతున్న వ్యవస్థపై మతిస్థిమితం లేకుండా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అవగాహన లేకుండా మాట్లాడిన న్యాయవాది వెంటనే దస్తావేజు లేఖరులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సమావేశంలో దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు సంద రమేష్, వనపర్తి సబ్ ఆఫీస్ అధ్యక్షులు కాటమొని కృష్ణ గౌడ్, సీనియర్ డాక్యుమెంట్ రైటర్ ఆదిల్, ప్రధాన కార్యదర్శి.శివ జయ రాములు, మన్నెంకొండ పాల్గొన్నారు.

## దేవరకద్ర పెద్ద చెరువులో చేప పిల్లలని విడుదల చేసిన.జిల్లా అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు



**దేవరకద్ర సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పెద్ద చెరువులో జిల్లా అధికారులు మరియు.మండల కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కలిసి. లక్షా పదివేల.చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో. అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ మండల నాయకులు మాట్లాడుతూ. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వారికోసం వరి ఆర్థిక అభివృద్ధి మెరుగు పరచాలని టూవీలర్ వెహికల్స్ మరియు ఇతర సామాగ్రిని కూడా అందించారని. వారు అన్నారు అనంతరం స్థానిక ఎస్సై ఎంపీడీవో ఎమ్మార్వో ఇతర అధికారులను సలవులతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి. జిల్లా ఏడి రాధ. రోహిణి .జిల్లా అధ్యక్షులు గోని శ్రీనివాసులు.మండల అధ్యక్షులు.వెంకట్ రాములు. టిసి వర్మ .మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటేష్. వీరప్పయ్య దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి. అంజన్ కుమార్ రెడ్డి. పార్కు అలీ. ఇతర ముక్క కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో మూడో నేత్రంగా సీసీ కెమెరా



**చిన్నంబావి సూర్య న్యూస్:** ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని చిన్నంబావి ఎస్సై నాగరాజు ప్రెస్ మీట్ లో తెలిపారు.ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని అన్నారు. ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని. ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది అన్నారు. సీసీ కెమెరాలు లేకపోతే కేసులు ఛేదించడంలో ఆలస్యం జరుగుతుందని ఇప్పటికే కొన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. కెమెరాలు పోలీసుల మూడో నేత్రం ఏ సమయంలోనైనా, ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పని చేస్తాయి అని, ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని పేర్కొన్నారు.

## అల్ ఇండియా సినియర్ రెజ్లింగ్‌లో విజయం సాధించిన నాగలక్ష్మి ని అభినందించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమేష్ కుమార్



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ పట్టణ కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థి నాగలక్ష్మి అల్ ఇండియా సీనియర్ రెజ్లింగ్‌లో విజయం సాధించిన ఈ అసాధారణ విజయం నిజంగా గర్వకారణం ఇది మీ కృషి పట్టుదల కష్టం క్రమశిక్షణ తో పట్టుదలకి వచ్చిన ఈ ఫలితం మరింత ఉన్నత శిఖరాలు సాధించేందుకు ప్రేరణ కావాలి ఎన్నో విజయాలను సాధిస్తూ మీ ప్రయాణం ఇంకా ఎన్నో విశిష్ట సాయిని ఎదుగుతూ అనుకున్న పట్టుదల సాధించాలని ఉమేష్ కుమార్ అభినందనలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మరికల్ విద్యుత్తు 132 కెవి ఉపకేంద్రంలో గురువారం అత్యవసర మరమత్తుల నిమిత్తం వలన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు చిన్న చింతకుంట మండల పరిధిలోని ఫర్దిపూర్ బండర్ పల్లి లాల్ కోట పల్ల మద్రి గ్రామాల లోని ప్రజలు రైతులు వ్యాపారస్తులు అందరు కలిసి మూడున్నర గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది సహకరించగలరని మండల విద్యుత్ సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు

# పురుగు రోగం రాని పంట ఆయిల్ ఫామ్ పంట

### - రైతు సాగు చేస్తే ప్రభుత్వ ప్రోత్సకాలు
### - జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకొని పురుగు రోగం రాణి పంట ఉన్నదంటే ఆయిల్ ఫామ్ పంటని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్ అన్నారు. బుధవారము అల్లంపూర్ మండల పరిధిలోని క్యాతూరు గ్రామంలోని రైతు వేదికలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఉధ్వాన శాఖాధికారి ఏమీ అక్బర్ మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంటను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని లక్షల కోట్ల రూపాయలు మలేషియా ఇండోనేషియా అంటే దేశాల నుంచి ఆయిల్ ను దిగుమతి చేసుకుంటున్నామని మన సంపద పోతుందానీఉద్దేశంతో మన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కృషి ఫలితంగా నేడు మన రాష్ట్రంలోనూ 8000 ఎకరాలకు పైగా సాగయినట్లు వారి వెల్లడించారు. ఆయిల్ పంప్‌పంటకి వాతావరణం అనుకూలంగా ఉండడంతో ప్రభుత్వం పుస్తకాలతో సబ్సిడీ రూపంలో రైతుకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఏ పంటకు లేని రక్షణ చట్టం ఆయిల్ ఫామ్ పంటకు ఉన్నదని డ్రిప్పు సిస్టం మొక్కలు అధికారుల సూచనలు సలహా మేరకు పాటిస్తే నాణ్యతమైన దిగుబడి వస్తుందని అధిక లాభాలు వస్తాయని రైతులకు తెలిపారు. పంటను పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతు దిగులు పడాల్సిన అవసరం లేదని ఈ పంటకు పూర్తి రక్షణ చట్టం ఉన్నదని ఆసక్తి చూపిసాగు చేయాలని వాడుకోరారు. ఒక్కసారి సాగు చేస్తే 30 నుంచి 35 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని. నీటి వసతులు కచ్చితంగా ఉంటేనే సాగు చేయాలని వారు కోరారు. మూడున్నర సంవత్సరాల వరకు పంట మధ్యలో రెండవ పంట సాగు చేసుకోవచ్చని నాలుగు సంవత్సరాల నుండి పంటను కాపాడుకుంటూ మధ్యలో కోకో పంటను సాగు చేసుకుని రెట్టింపు ఆదాయం పొందాలని వారు తెలిపారు. ఎకరానికి 10 టన్నులు దిగుబడి తో పాటు పెట్టింపు ధర ఉంటుందని సూచించారు. నాణ్యత ప్రమాణాలు బట్టి ప్రభుత్వం ధర ఇస్తుందని వారు. పేర్కొన్నారు. మన రాష్ట్రంలోనూ వరంగల్ కరీంనగర్ జిల్లాల్లో అత్యధికంగా సాగు చేసినట్లు. జోగులమ్మ గద్వాల జిల్లాలో కూడా రైతులు సాగు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎక్కువ రైతులు సాగు చేస్తే. దగ్గర్లోనే ఆయిల్ కంపెనీ ఏర్పాటు చేసి రైతు లకు ఇబ్బంది లేకుండా చూడాలని ఉద్దేశంతో ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ. ప్రభుత్వమే ఇబ్బందులు లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్విని చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పెయిడ్ మేనేజర్ శివ నాగిరెడ్డి. జిల్లా సహకార అధికారి శ్రీనివాసు వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి. ఉధ్వన అధికారి ఇమ్రాన్. ఫీల్డ్ ఆఫీసర్ త్రివిక్రమ్. సీఈవో హుస్సేన్ పీరా. ప్రభాకర్ విస్తరణాధికారిమానసడైరెక్టర్లురైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడా కారుల ఎంపిక



**గద్వాలప్రతినిధి సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో సీనియర్ మరియు జూనియర్ కబడ్డీ సెలక్షన్ నిర్భహించడం జరిగింది. ఈ సెలక్షన్‌కు గద్వాల జిల్లా నుండి మండలాల నుండి దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. వీరిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడా కారులను సెలక్షన్ చేయడం జరిగింది. సెలక్షన్ చేసిన క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందని కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు డికె. స్నిగ్ధ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కబడ్డీ నరసింహా తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో క్రీడాకారులు తమవంతు పాత్ర పోషించాలన్నారు. ప్రతిభగల క్రీడాకారులను విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రీడల్లో చరుగ్గా పాల్గొని జయాపజయాలకు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. చైర్మన్ అబ్రహం,ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, మరియు ట్రెజరర్ చందు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్లు ప్రభాకర్ ,వీర వసంత రాయుడు,విజయ్ బాబు, పిఈటిలు హైమవతి, స్రవంతి, జగదీష్, రాజేంద్ర, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు సురేష్,సర్వేస్, రాజశేఖర్, శివ, గితన్న, ఉన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించండి

### - ఐఎన్‌టియుసి జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్



**గద్వాల సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖ లో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం ) జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి)జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ ఆర్ పి జయప్రకాష్ డిమాండ్ చేశారు. గత 3 నెలలుగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు అందకపోవడం తో కుటుంబ పోషణ భారం కూడా భరించలేక మానసికంగా కృంగి కృశించి పోతున్నారని ఆయన అన్నారు. ఇంటి అద్దె, పిల్లల చదువుల ఫీజులు, పాలు, పేపర్ బిల్లు, కరెంటు బిల్లు, రవాణా చార్జీలు చెల్లించ లేక మానసికంగా,ఆరోగ్యంగా ఎంతో కష్టపడి అప్పులు చేసుకొని డ్యూటీకి వెళుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన రెగ్యులర్ ఉద్యోగులకు, పెన్షన్ దారులు కు వారి ఖాతాలో జమ అవుతున్నాయని మరి మాకెందుకు 3 నెలలు కావస్తున్న ఈరోజు వరకు వారికి ఎందుకు వేతనాలు ఇవ్వడం లేదని సూటిగా రాష్ట్ర ప్రభుత్వంను ఆయన ప్రశ్నించారు. వేతనాలు ఇవ్వకపోతే వారు ఎలా విధులు నిర్వర్తించాలని ఆయన అన్నారు. కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఉన్నతాధికారులు పనులు చేయమంటారు గానీ వేతనాలు ఇవ్వకుండా వారు ఎలా ఉద్యోగాలు చేస్తారని ప్రశ్నించారు, ఇది ఇలా ఉండగా జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లో కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఏ ఎన్ ఎమ్ లు, లాబ్ టెక్నీషియన్స్, హెల్త్ అసిస్టెంట్ లు, ఫార్మాసిస్ట్ లు, స్టాఫ్ నర్స్ లు, ఈ సి ఏ ఎన్ ఎమ్ లు, సపోర్టింగ్ స్టాఫ్ లు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, మెడికల్ ఆఫీసర్ లు, టి బి విభాగము తదితరులు కలిపి జిల్లా లో మొత్తం 350 మంది దాకా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి) జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ ఆర్ పి జయప్రకాష్ వివరించారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజ నర్సింహ లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# సీనియర్ పురుషుల సాఫ్ట్ బాల్ జట్టు ఎంపిక

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్యన్యూస్ :** ఈ నెల 28 నుండి 30 వరకు ఆదిలాబాద్లో జరుగనున్న 12వ తెలంగాణ రాష్టు) స్థాయి సీనియర్ పురుషుల సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే మహబూబ్నగర్ (ఉమ్మడి) జిల్లా పురుషుల జట్టు ఎంపిక స్టేడియం గ్రౌండ్, మహబూబ్నగర్ లో ఈ నెల 21 న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు జి. రాఘవేందర్, బి.నాగరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు గతంలో సబ్ జూనియర్ లేదా జూనియర్ రాష్ట్ర సాధియిలో పాల్గొన్న అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. అర్హులైన క్రీడాకారులు తమ ఆధార్, ఇతర సర్టిఫికెట్లతో స్టేడియం గ్రౌండ్, మహబూబ్ నగర్ నందు హాజరు కావాలని తెలిపారు.పూర్తి వివరాలకు ఈ నంబర్లను 9959016610, 9959220075.సంప్రదించవచ్చు.

సూర్య
www.suryaa.com



## కేటీఆర్‌ని కలిసిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** హైదరాబాద్ లోని నందినగర్ నివాసం నందు మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించి, బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

## ఎంపీడీవోకు సన్మానం చేసినా కాంగ్రెస్ నాయకులు



**కోయిల్‌కొండ సూర్యన్యూస్:** కోయిలకొండ మండలం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ధనుంజయ గౌడ్ జిల్లా ఎంపీడీవోల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఎంపీడీవోకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి, మండల సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## మైనర్ పిల్లలు బైక్ నడిపితే కఠిన చర్యలు తప్పవు.
## ఎస్సై సద్దాం హుస్సేన్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సద్దాం హుస్సేన్ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలో 17 ఏళ్ల యువకుడు తన ద్విచక్ర వాహనంపై నలుగురు ప్రయాణిస్తుండగా ఎస్ఐ సద్దాం హుస్సేన్ పట్టుకొని 3000 రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, అందుకు తల్లిదండ్రులు శిక్ష అర్హులని అన్నారు. మైనర్ల చేత బైక్ రైడింగ్ అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ నేపథ్యంలో పట్టణంలో లింగాల్ రోడ్డు చౌరస్తాలో బైక్ పైన పట్టుకుని జరిమానా విధించారు అందులో 17 ఏళ్ల ఇరగోటి శివకుమార్ తన బైక్ పై నలుగురిని తీసుకు వెళ్తుండగా పట్టుకొని కు జరిమానా విధించారు అనంతరం తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## మత్స్య కారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బండర్ పల్లి గ్రామంలోని పెద్ద చెరువులో వంద శాతం సబ్సిడీతో 54వేల చేప పిల్లలను వదిలే కార్యక్ర మానికి అయినా హాజరై మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరిగిందన్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ అధిక నిధులు తీసుకొస్తూ ప్రజా మన్నన పొందారని ఆయన తెలిపారు. ముదిరాజ్ సంఘం నాయకులు డాఅఅజానకి రామ్ ముదిరాజ్, డోకూర్ రాము,తిరుపతి, కోట్ల శ్రీను, కోట్ల రామకృష్ణ, సాయిలు,గోకం రాములు, నర్సిములు, గోవిందువాకిటి చంద్రమౌళి, నవీన్ కుమార్, గోకం హన్మంతు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి, మొగిలన్న, నరేష్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య :** మండల కేంద్రానికి చెందిన ఆగమము హేమలత అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆర్థిక సాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథతతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ నాయకులు శేఖర్ కేతేపల్లి వెంకటయ్య అబ్దుల్లా మండ్ల ఆంజనేయులు కవెల రాములు కొంకలి వెంకటేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి
## కెవిపి ఎస్ అధ్యక్షుడు



**రాజోలి సూర్య న్యూస్ :** రాజోలి మండల కేంద్రంలోని గాంధీ సెంటర్లో కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల క్రిందట రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామం నివాసి అయిన దళిత ఎర్రశేఖర్ బీసీ కులానికి చెందిన భవాని అనే అమ్మాయిని ప్రేమించి చట్టబద్ధంగా ఆదర్శ వివాహం చేసుకున్నాడు. దళిత ఎర్ర శేఖరు ఆయన ఇంటి దగ్గర అర్ధరాత్రి కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి దహనం చేయడం జరిగింది. ఇది క్రూరమైన చర్యని ఇటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి ఆర్ విజయ్ కుమార్ అన్నారు. అత్యా కావించబడిన వ్యక్తికి 50 లక్షల పరిహారం ఇవ్వాలని ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మూడెకరాల భూమి ఇవ్వాలని అన్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు142 కుల దురహంకార హత్యలు జరిగాయని దీనిపై చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని అన్నారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసుల రక్షణ కల్పించాలని అన్నారు. హత్య చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో కులాంతర హత్యలు జరగకుండా ప్రభుత్వమే చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఆనంద్ బాబు రవి సౌలు రాజు దస్తగిరి దుబ్బన్న సిఐటియు నాయకులు లక్ష్మన్న తిప్పారెడ్డి రైతులు బెంజమిన్ నాగేష్ పాల్గొన్నారు.

## పొన్నకల్‌లో చండీయాగంలో పాల్గొన్న నాయకులు



**అడ్డాకుల సూర్యన్యూస్:** మండల పరిధిలోని పొన్న కల్‌లో బుధవారం కాంగ్రె స్ సీనియర్ నాయకుడు డి.లింగారెడ్డి నివాసంలో నిర్వహించిన చండీ యాగం పూజా కార్యక్ర మంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ ఆమోదం అభినందనీయం..
## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉండకూడదన్న నిబంధనను ప్రభుత్వం ఎత్తివేయడం శుభసూచికమని ఈ నిబంధనను తొలగిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్యమోహన్ రెడ్డి అన్నారు. ఈ ఆర్డినెన్స్ ఆమోద ముద్రతో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా సర్పంచ్, వార్డ్ మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభించిందన్నారు. సేవ చేయాలనే ఉద్దేశంతో ఉన్న ప్రతి ఒక్క రాజకీయ నాయకులకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని ఇది మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు అని తెలిపారు.

## భారతీయ నారీ శక్తికి నిలువెత్తు రూపం
## ఝాన్సీ లక్ష్మీబాయి



**ధన్వాడ సూర్య న్యూస్ :** ప్రథమ భారత స్వాతంత్ర సంగ్రామంలో తన వీర పరాక్రమాలతో బ్రిటిషు వారిని గడగడలాడించి, మగధీరులే ఆంగ్లేయుల బారిన పడి ప్రాణాలు కోల్పోయినా, పిరికిపందల్లా పారిపోయినా లక్ష్మీబాయి మాత్రం ప్రజలకోసం, స్వాతంత్రం కోసం కదనరంగంలో చివరివరకూ పోరాడి 'కాల్పి' అనే ప్రదేశం వద్ద వీరమరణం పొందింది. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నాడు శివాజీ చౌరస్తా దగ్గర వీరనారి ఝాన్సీ రాణి లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఇట్టి కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్
## పట్టివేత : ఏ ఎస్ ఐ అరుణ్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ యజమాని, డ్రైవర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏ ఎస్ ఐ అరుణ్ తెలిపారు. బుధవారం షేర్నపల్లి గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్ సవారి అశోక్ తండ్రి రాములు, షేర్నపల్లి నుండి మొగల్ మడ్కకు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే లోకుర్తి దగ్గర దామరగిద్ద పోలీసు సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవర్ సవారి అశోక్ అలాగే ఓనర్ ఏం శివకుమార్ గౌడ్, జాజాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఏ ఎస్ ఐ అరుణ్ తెలిపారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి ఆశయ సాధనకు కృషి చేద్దాం
## - సాయి స్కూల్ కరస్పాండెంట్ సాయిలీల



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** వీరవనిత ధీరశాలి బ్రిటిష్ దురాక్రమణ పై 1857 తిరుగుబాటుకు నాయకత్వం వహించిన తొలి మహిళ నాయకురాలు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా శ్రీ సాయి స్కూల్ లో ఆమె చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ సాయి లీల పూలమల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఝాన్సీ లక్ష్మీబాయి ఆదర్శం తీసుకొని వారి వారి యొక్క ఆశయాలు నెరవేర్చుటకు కృషి చేయాలని తెలిపారు. ప్రిన్సిపల్ బాలప్ప, అమీనా, హెచ్ .నర్సింహా, ఉమా మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన
## ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కళ్యాణ్



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ట్యాంక్ బండ్ మీద బుధవారం స్పెషల్ డ్రైవ్ ను ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కళ్యాణ్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ టౌన్ ట్యాంక్ బండ్ మీద ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ వారి సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్యాంకు బండ్ మీద ఆటోలు మరియు క్రూజర్లు వాళ్ల కెపాసిటీని మించి రోజువారీ కూలీలను ఎక్కించుకొని ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రెండు ఆటోలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అలాగే మీరు ఇలాగా ఆటోలలో వెళితే మీకు ప్రాణాపాయం ఉంటుందని వ్యవసాయ కూలీలను మరియు ఇతరులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కళ్యాణ్ దిశా నిర్దేశాలు చేయడం జరిగింది.

## వనపర్తిలో ఘనంగాఇందిరా గాంధీ జయంతి వేడుకలు నివాళులర్పింపించిన ఎమ్మెల్యే. మేఘారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి నిరుపేదల అభ్యున్నతికి వెన్నుదన్నుగా నిలిచి ఉక్కు మహిళగా పేరుగాంచారని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరా పార్క్ లో ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గరీబీ హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారన్నారు.బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు.హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నారు.ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని అన్నారు.ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ చైర్మెన్. పాకనాటి కృష్ణ,మాజీ కౌన్సిలర్లు. బ్రహ్మం, సత్యం సాగర్, మాజీ ఎంపీపీ. శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య, లక్కాకుల సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**కోయిలకొండ సూర్యన్యూస్:** భారతమాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు టైలర్ బాలు గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు ప్రశంసనీయమని వారుకొనియాడారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, పవన్ గౌడ్, బండి నాగరాజు, రామస్వామి, గౌస్ ,జగన్ గౌడ్ ,వై రాజు గౌడ్, సతీష్, మనోజ్ కుమార్, రైహి మాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతి ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలోనే నిరుపేదలకు ఇండ్లు భూములు పంపిణీ కార్యక్రమం చేశారని నాయకులు తెలిపారు దేశానికి ఇందిరాగాంధీ అందించిన సేవలను కొనియాడారు, కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య బీరం బుచ్చిరెడ్డి ఎండి కుసీదు మైనారిటీ ప్రెసిడెంట్ ఎండిఫరీద్ గుగ్గిల కావేరి మాజీ ఎంపిటిసి మెట్రో శివ బాలస్వామి వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



**లింగాల,సూర్య న్యూస్:** దేశంలో పేదరిక నిర్మూలన కోసం ఎనలేని కృషిచేసిన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు.బుధవారం భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను లింగాలలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, లింగాల హై స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజల్, భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండలంలో ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలను బుధవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బస్టాండ్ దగ్గర ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆమె భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు గరీబో హఠవో అనే నినాదంతో దేశానికి సేవ చేసిందని స్మరింప చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ టౌన్ అధ్యక్షుడు శివన్న మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు కేశపల్లి వెంకటయ్య శేఖర్ మేస్త్రి బాలయ్య అబ్దుల్లా కొంకలి మల్లేష్ మండ్ల ఆంజనేయులు పెద్ద బాలస్వామి కవెల రాములు రవి చరణ్ యాప చెట్టు సామేలు తదితరులున్నారు.

## అజ్జకొల్లుగ్రామంలో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో మాజీ ప్రధాని ఇందిర గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా గాంధి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి స్వీట్లు పంచడం జరిగింది,ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి , సాయి బాబా గ, కరుణాకర్ రెడ్డి ,జయ చందర్ ,జూరాల రాములు , శ్రీనివాస్ గౌడ్ ,సత్య నారాయణ గౌడ్ ,బ్రహ్మం, వెంకట్ రెడ్డి ,రాములు ,తులసి రెడ్డి ,ప్రభాకర్ ,రవి , కురుమూర్తి ,భాస్కర్ ,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**అమరచింత, సూర్య న్యూస్:** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ యొక్క 108 వ జయంతి వేడుకలను బుధవారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ప్రపంచ నలుమూలాల చాటి చెప్పిన మహా నాయకురాలని కొనియాడారు. ఆనాడు గరీబ్ హటావో నినాదంతో పేదలకు కనీస అవసరాలైనా రోటీ, కపడా, మఖాన్ నినాదంతో పేదలకు అభివృద్ధి పనులను చేయించిన ఘనత ఇందిరా గాంధీకి దక్కుతుందని తెలిపారు. రాజభరణాలను రద్దుచేసి బ్యాంకులను జాతీయం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను మరువలేవని ఆమె ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్ రవికాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్, నాయకులు మహంకాళి విష్ణు, తిరుమలేష్, రాకేష్ గౌడ్, జగదీశ్ రెడ్డి, మహమ్మద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**ఆత్మకూర్ /మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో బుధవారం మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఆర్థిక సంస్కరణలు పేదల కోసం, భూ సంస్కరణల కోసం, భూ పంపిణీ వంటి పథకాలు అమలు చేసిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు .భారతదేశం మొదటి మహిళా ప్రధానిగా పేరుగాంచారని, మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా పనిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ,పార్టీ నాయకులు తులసిరాజు ,గణేష్, దామోదర్ ,భాజన్న ,మణివర్ధన్ రెడ్డి ,బుచ్చన్న ,కరణ్ లాల్ ,సాయి రాఘవ ,జహంగీర్ , నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళ,మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహాన్నికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ పట్టణ కేంద్రంలో ఇందిరా గాంధీ 108 వ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర ఇందిరా గాంధీ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ప్రధాని భారతరత్న కూడా తొలి మహిళనే అని తెలిపారు.ఇందిరా గాంధీ నిరంతరం ప్రజల శ్రేయస్సు కొరకే పనిచేశారని పేద ప్రజల కొరకు ఎన్నో పథకాలను అందించి ప్రజల మనసులో సిరస్థాయి గా నిలిచిపోయారని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు కూడా రావడం చాలా సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య. మండల అధ్యక్షుడు బెలగొండి ఈరన్న. పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే ఆంజనేయులు. పోలమోని రామకృష్ణ. గోవర్ధన్. టెన్షన్ రఘు. బొంత మొగులయ్య. యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి మాట్లాడుతూ దేశం నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అంటే మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ పరిపాలన విధానం అన్నారు. ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల రూపాయి మూల్యాంకనం లాంటి అనేక సంచలన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజుల శివకుమార్, జట్రం లక్ష్మయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, నరేందర్ గౌడ్, సూరి గౌడ్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి. చెనప్ప రజక, నవీన్ చారి, టప్ప భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ కి నివాళి



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** మాజీ ప్రధానిఇందిర గాంధీ జయంతిని బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్లో ఘనంగానిర్వహించారు. నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ .సదా శివారెడ్డి, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ హితం కోసం,ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు.ముఖ్యంగా ఇళ్లు లేని ప్రతి పేదకు ఇళ్లు నిర్మించారని అవి ఇప్పటికీ ప్రతి గ్రామంలో కనబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి,యూత్ పట్టణ అధ్యక్షులు యూసఫ్ తాజ్, పల్లా అనిల్, ఎరుకలి వెంకటయ్య, సదతుల్లాహ్, సూర్యకాంత్, రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి
### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** జిల్లాలోని బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ- జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా స్థానిక సంస్థ హాజరై స్ఫూర్తిదాయక అభిప్రాయంతో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గా%శీ%గ్వర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఎస్. డీ.సీ రాజేందర్ గౌడ్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, డీ పీ ఆర్ వో ఎం.ఏ. రషీద్, ఇతర శాఖల జిల్లా అధికారులు, డిసిపివో కరిష్మా , చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వకర్త నర్సింహులు, జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సిబ్బంది ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయ చిన్నహాలు రంగవల్లికలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** సంస్కృతి సాంప్రదాయలకు చిన్నాహాలు రంగవల్లికలని చిన్నారుల్లో దాగి ఉన్నా కళలను వెలికి తీసేందుకు బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోజిల్లా గ్రంథాలయం ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహింస్తుందని లైబ్రేరియన్ శిల్ప అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో ఆవర్ణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈకార్య క్రమంలో రామ్మోహన్ రఘు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండలం గడ్డమీది అప్పంపల్లి దగ్గర గల జిల్లా హాస్పిటల్ ఆవరణలో బుధవారం నారాయణపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్న దాన కార్యక్రమం నిర్వహించా రు. ఈసందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ మాట్లాడు తు పేదల సంక్షేమమే లయ న్స్ క్లబ్ ధేయమని సమాజ సేవాయే పరమార్థమని అన్నారు. అన్నదానం వలన ఇతరుల ఆకాలిని తీర్చడం పుణ్య సార్థకమని అన్నారు ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ కార్యదర్శి సాయినాథ్ రవికుమార్ గౌడ్ సదానంద్ చారి బబిత బట్టడ్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మండల సూపరింటెండెంట్ గా రామకృష్ణ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**కృష్ణ సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల నూతన సూపరింటెండెంట్ గా పి. రామకృష్ణ రెడ్డి పదవి బాధ్యతలు బుధువారం చేపట్టారు. మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు పదోన్నతి పొంది కృష్ణ మండలం సూపరింటెండెంట్ గా బదిలిపై విచ్చేసినట్లు వారు అన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారిస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తున్నానని మండల సూపరింటెండెంట్ పేర్కొన్నారు. అంతకుముందు కార్యాలయ సిబ్బంది ఆయనను సాధారణంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న శివరాజ్ పాటిల్



**కృష్ణ సూర్య న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తుల పట్ల మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ మానవత్వం చాటుకున్నారు. బుధవారం రాయిచూర్ బైపాస్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కృష్ణ మండలం నుంచి అటు వైపు ప్రయాణిస్తున్న శివరాజ్ పాటిల్ హుటా హుటిన ఘటన స్థలాన్ని చేరుకుని గాయపడిన క్షత గాత్రులను వెంటనే దగ్గరుండి అంబులెన్స్ ను పిలిపించి ఆసుపత్రికి తరలించారు. వైద్యులకు సమాచారాన్ని అందించి అత్యవసర చికిత్స ప్రారంభమయ్యేలా ఏర్పాట్లు చేశారు. ప్రమాదంలో అదృష్టవశాత్తూ ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్య సిబ్బందితో శివరాజ్ పాటిల్ మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారికి ధైర్యం కల్పించారు. సేవా భావం,మానవతా విలువలు ప్రజల పట్ల ఉన్న నిజమైన బాధ్యత కలిగిన గుణాలు, ప్రజల కష్ట, సుఖాల్లో సహాయం అందించే ఇటువంటి నాయకత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని శివరాజ్ పాటిల్ ను పలువురు ప్రయాణికులు,మండల ప్రజలు, నాయకులు ప్రశంసించారు.

## కుక్క అడ్డు తగిలి గాయాల పాలైన వ్యక్తి మృతి

**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని మాచుపల్లి గ్రామానికి చెందిన కురుమూర్తి అనే వ్యక్తి పని నిమిత్తం 17వ తారీఖున సాయంత్రం రాజాపూర్ వెళ్లి మాచుపల్లి కి వస్తుండగా మార్గమధ్యలో కుక్క అడ్డు రావడంతో కుక్కను తప్పించబోయి కిందపడడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. దీంతో బాధితుడుని వనపర్తి హాస్పిటల్ కి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. దీంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు. తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం.




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహబూబ్ నగర్ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, ఆమనగల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి శుక్లాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని రామ్ రెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుర్లపల్లి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల గోపాల్, జిల్లా ఆప్తామిక్ ఆఫీసర్స్ బావండ్ల వెంకటేష్, వీరమల్లా వెంకటస్వామి, లయన్ క్లబ్ సభ్యులు కిషన్,మేకల శ్రీనివాసులు,దారమోని గణేష్,రవి తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్త్రీ శక్తి దివస్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో వీర వనిత శ్రీ ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతినీ పట్టణంలోని న్యూ ఎరా జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ధైర్యం, దేశభక్తి, త్యాగం అనే విలువలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన మహానుభావులలో జాన్సీ రాణి లక్ష్మీబాయి స్థానం అగ్రగణ్యంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ యాదవ్ ,పాఠశాల యాజమాన్యం, కార్యకర్తలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి. ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్:** విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ బుధవారం అన్నారు. కోమటికుంట, దత్తారం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్సే వన్ మార్కులను అంతర్జాలంలో నమోదు చేయాలన్నారు. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఉత్సవాలలో నోబుల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**గద్వాల సూర్య న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల శాఖ వారి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో నోబుల్ పాఠశాలకు చెందిన సన కౌసర్ (9వ తరగతి) తృతీయ బహుమతి, ఉపన్యాస పోటీలో ఎం.కావ్య శ్రీ (9వ తరగతి) తృతీయ బహుమతులు సాధించి ఏబీవీపీ స్టేట్ ఉమెన్స్ కన్వీనర్ నీతు సింగ్ చేతులమీదుగా ప్రశంస బహుమతి అందుకోవడం జరిగింది. ఇంతటి అద్భుత ప్రదర్శన కనబరచిన విద్యార్థినిలను నోబుల్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి ,ఏ ఓ జయ, సుజాత మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## సిపిఆర్‌పై అవగాహన

**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో :** జిల్లా కేంద్రంలోని అక్షర జూనియర్ కళాశాలలో బుధవారం సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యంఐసియు వైద్య బృందం ఆధ్వర్యంలో అవగాహన శిక్షణ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ సిపిఆర్ ప్రాణ రక్షణలో కీలకం అని చెప్పారు. హార్ట్‌ఎటాక్, కార్డియా, అరెస్ట్ పరిస్థితుల్లో తొలి నాలుగు నిమిషాలు అత్యంత కీలకం. యంఐసియు ఇన్‌ఛార్జ్ డా. రఘు సుప్రిత్ రెడ్డి తెలిపారు. ఛాతి పీడనం, శ్వాస విధానం వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్షర జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి. రవి.చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



**దేవరకద్ర సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని. ఎప్పుడు హెల్దిగా ఉండి. మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాలని స్థానిక ఎస్సై నాగన్న అన్నారు మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్లో మహబూబ్నగర్ రవి చిల్డ్రన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగన్న. చూయించుకున్నారు. వారితో పాటు ప్రతి ఒక్కరు కూడా హెల్దిగా ఉండాలని ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలియజేశారు.

## బాలికలతో అనుచిత ప్రవర్తనపై ఉపాధ్యాయుడు సస్పెండ్

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని గంట్రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తించే ఘటన వెలుగుచూసింది. పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి జడ్పీ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పవన్ జైన్ బాలికలతో అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు రావడంతో జిల్లా విద్యాధికారి తక్షణంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా విద్యా అధికారి ఎ. రమేష్ కుమార్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, పాఠశాల విద్య శాఖ నియమావళి ప్రకారం క్రమశిక్షణా విచారణ పూర్తయ్యే వరకు ఆయన్ని సేవల నుండి తప్పించారు. ఈ సందర్భంగా సస్పెన్షన్‌లో ఉన్నంతకాలం ఆయన్ను ప్రధాన కార్యాలయానికి పరిమితం చేస్తూ, అనుమతి లేకుండా బయటకు వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వులలో జీవనాధార భత్యం మాత్రమే చెల్లించబడుతుందని స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రతులను సంబంధిత ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి, భరణి అధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు పంపించారు.ఈ ఘటనతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## గోకారం ప్రాజెక్టు సామర్థ్యాన్ని తగ్గించాలి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి భూ నిర్వాసితుల వినతి



**చారకొండ, సూర్య న్యూస్:** గోకారం వద్ద చేపట్టనున్న ప్రాజెక్టు సామర్థ్యాన్ని తగ్గించాలని, మళ్లీ రీ సర్వే చేయించాలని ఎర్రవల్లి, ఎర్రవల్లితండా భూనిర్వాసితులు బుధవారం కల్వకుర్తిలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. భూనిర్వాసితులు మాట్లాడుతూ 2016–17లో జరిగిన భూ సేకరణ సర్వే సక్రమంగా నిర్వహించకపోవడంతో ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా గ్రామాలు పూర్తిగా ముంపుకు గురవుతున్నాయని అన్నారు. గోకారం ప్రాజెక్టు కు రీ సర్వే చేయించి ముంపుకు గురికాక కుండా చూడాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డికి విన్నవించడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు. తెలిపారు. కార్యక్రమంలో భూనిర్వాసితులు ఏకుల ప్రకాష్ , నేనావత్ నాగయ్య, దేవందర్, సంజీవ, శేఖర్, పర్వతాలు , సబ్బు పెద్దయ్య, గోపి, మోత్య పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయిని స్మరిస్తూ వారి త్యాగాలను గుర్తు చేస్తూ ఝాన్సీ లక్ష్మీబాయి చౌరస్తాలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు హిందూ ధార్మిక పరివార్ సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరల రామ్ మాధవ్,మహేష్ సాగర్ పుల్లారి శివ పాస్పల భీమేష్ భారత్ సాగర్ వాకిటి నర్సింహ మూర్తి వాకిటి ఆనంద్ రాహుల్ ఆంజనేయులు సీఎం ప్యాట బాలప్ప వాకిటి ఆకాష్ వాకిటి రాము బస్వారాజ్ మల్లెపల్లి నర్సింహ నరేష్ బిల్లా తదితరులు పాల్గొన్నారు.

## చారకొండ పర్యవేక్షణ అధికారిగా లాక్య నాయక్



**చారకొండ, సూర్య న్యూస్ :** మండల ఎంపీడీవో కార్యాలయంలో పర్యవేక్షణ అధికారిగా మూడవత్ లాక్య నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి పదోన్నతిపై పర్యవేక్షణ అధికారిగా చారకొండ ఎంపీడీవో కార్యాలయానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## అలంపూర్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఐజ సూర్య న్యూస్ :** రైతులు మధ్య దళారుల మోసాల బారిన పడకుండా, తాము పండించిన పంటకు సరైన మద్దతు ధర పొందేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, జోగులంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ నియోజకవర్గంలో నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. స్థానిక శాసనసభ్యులు విజయుడు ఈ కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు. అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అయిజ మండల కేంద్రంలో, అలాగే పులికల్ మరియు కిసాన్ నగర్ గ్రామాలలో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే విజయుడు స్వయంగా కేంద్రాలను ప్రారంభించి, రైతులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా, రైతులు తాము పండించిన పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించడానికి ఈ కేంద్రాలు ఒక గొప్ప వేదికగా ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేసిన కీలక సూచనలు రైతులకు ఒక భరోసానిచ్చాయి. ప్రభుత్వం కేవలం కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాక, రైతుల తరపున వారికి మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు.రైతన్నలు ఎంతో కష్టపడి పండించిన పంటను మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలి. మీ పంటకు సరైన మద్దతు ధర పొందేందుకు, దళారులను కాకుండా, ప్రభుత్వ మార్కెట్లను ఆశ్రయించండి.అని ఎమ్మెల్యే విజయుడు రైతులకు ప్రత్యేకంగా సూచించారు. సరైన సమయానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు ఆర్థికంగా స్థిరత్వం లభిస్తుందని, వారు నష్టపోకుండా ఉండేందుకు వీలవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతులకు అవగాహన కల్పించడంలోనూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడటంలోనూ వారు తమ వంతు సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆలంపూర్ నియోజకవర్గ రైతులకు ఈ యాసంగి/ఖరీఫ్ సీజన్‌లో ఒక గొప్ప ఉపశమనాన్ని, ఆర్థిక భద్రతను కలిగించింది అనడంలో సందేహం లేదు.

## ఆరోగ్య భీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా : అదనపు ఎస్పీరియాజ్ హుల్ హక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఆరోగ్య భీమా ప్రతి ఒక్కటి జీవితానికి ధీమా ఇస్తుందని నారాయణపేట అదనపు ఎస్పీ రియాజ్ అన్నారు. హెచ్డిఎఫ్సి,యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో హెూం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య భీమాపై బుధవారం అవగాహన కపించారు. నారాయణపేట: హెూం గార్డ్ సిబ్బంది ఆరోగ్య, ప్రమాద బీమా దృష్ట్యా ఏదైన అనారోగ్య సమస్య ఏర్పడితే విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో ప్రమాదం జరిగేతే వారి కుటుంబానికి ఆర్థిక బీమా,ఆరోగ్య బీమాకు సంబందించి జిల్లాఎస్పీ డాక్టర్ వినీత్ సూచలన మేరకు హెచ్.డి.ఎఫ్.డి, యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యయంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యల పైన అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి యాక్సిస్ బ్యాంకులలో ఖాతా కలిగిన సిబ్బంది ప్రతి సంవత్సరానికి 11,650 రూపాయలు ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లిస్తే కుటుంబంలోని నలుగురు( భార్య ఇద్దరు పిల్లలకు)33 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే హెచ్డిఎఫ్సి,యాక్సస్ బ్యాంకులలో శాలరీ అకౌంట్ కలిగి ఉండి ప్రతి నెల డెబిట్ కార్డు వినియోగిస్తే అనుకోని సంఘటనలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకి 30 లక్షల వరకు ఆర్దిక భీమా వర్తిస్తున్నదని తెలిపారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్య బీమా అనేది ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పైన దృష్టి సరించాలని ఏదైనా అనుకోని సంఘటనలు జరిగిన, ఆరోగ్య సమస్యవస్తే ఇలాంటి బీమాలు ఎంతో దోహదపడుతాయన్ని తెలిపారు. అలాగే ఆర్థిక భద్రత పైన దృష్టి సరించాలని, సులువుగా లోన్ ఇస్తామని ఆశ చూపే యాప్ లలో లోన్లు తీసుకోవడం వల్ల అదిక వడ్డీలు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తారని, అలాంటి యాప్‌లలోలోన్లు తీసుకోని ఇబ్బందులకు గురి కాకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇలాంటి బీమాలు ఎంచుకోవడం వల్ల మీరు మీ పైన ఆధారపడిన కుటుంభం సభ్యులకు ధీమా కలిగి ఉంటుందని తెలిపారు. హెూంగార్డు ఇంచార్జ్ ఆర్ ఎసీ మద్దయ్య,ఆర్ ఎస్సై లు శ్వేత, శిరీష, హెచ్డిఎఫ్సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ అధికారులు, సిబంది, హెూం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వయో వృద్ధులశేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు తోడ్పాటు అందిద్దాం : ఆర్డీవో రాంచందర్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు మనందరం వారికి తోడ్పాటు అందివ్వా లని నారాయణపేట ఆర్డీఓ రామచంద్రనాయక్ కోరారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల లో భాగంగా బుధవారం మహిళా,శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుకలు –2025 కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో ఉన్న వయోవృద్ధుడు ఒకజ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. ముసలోళ్ళు అయిపోయారు వాళ్ళేకేం తెలుసులే అనే ధోరణి అందరిలో ఉంటుందని, ఈ అభిప్రాయాన్ని తాను ఏకీభవిస్తానని అన్నారు. కానీ వారి అనుభవం నేర్పిన పాఠాల ముందు మనం దేనికి సరి తూగం అన్నారు. ఏ తల్లిదండ్రి అయినా తమ పిల్లలు తమ వృద్ధాప్యంలో తమకు ఏదో చేస్తారని ఆశించరని, తమ కొడుకులు గొప్పగా ఉండాలని, కీర్తి ప్రతిష్టలతో జీవించాలని కోరుకుంటారని తెలిపారు. కానీ ఈ మధ్య పత్రికలలో డబ్బు కోసం తల్లి ని చంపిన తనయుడు, ఆస్తి కోసం తండ్రిని కడతేర్చిన తనయుడు అనే వార్తలు వస్తుండటం చూసి ఎంతో బాధ కలుపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో తల్లి తండ్రి, కొడుకు, కోడలు, మనవడు, మనవరాలు ఇలా అందరూ కలసి ఉండటంలో ఉన్న ఆనందం వేరేలా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. వయోవృద్ధులకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆర్డీఓ సూచించారు. వయో వృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం సిటిజన్ యాక్ట్ లో ఉందని ఆయన చెప్పారు. పిల్లలకు ఇచ్చిన ఆస్తిని కూడా వయో వృద్ధులు తిరిగి తాము పొందే అవకాశం ఆ యాక్ట్ కల్పిస్తుందని తెలిపారు. అలాగని అందరూ అలా ఉంటారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ వయో వృద్ధులను పట్టించుకోకుండా, వారి పోషణ భారం చూసుకోకుండా ఉండే వారిపై ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే విచారించి వయోవృద్ధులకు తగిన న్యాయం చేస్తామని ఆర్డీఓ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ.. మీకు, మీ వయసుకు ఉన్న అనుభవం ముందు ఏమీ మాట్లాడలేను అన్నారు. వయోవృద్ధులు తమ శక్తి మేరకు చిన్న చిన్న ఆరోగ్య చిట్కాలు, వ్యాయమం, నడక వంటివి చేయాలని, జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా ఒక పార్కు కూడా ఉందని గుర్తు చేశారు. వయోవృద్ధులు తమకు ఎలాంటి సమస్య ఉన్నా ఎల్డర్ లైన్ 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ ఆత్మారాం ఏడికే, సుదర్శన్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి క్లుప్తంగా వివరించారు. ఒకరిద్దరు సీనియర్ సిటిజన్స్ జిల్లా కేంద్రంలో ఏదైనా ప్రభుత్వ స్థలం ఉంటే అందులో వయోవృద్ధుల సంక్షేమ భవనాన్ని నిర్మించే ఏర్పాటు చేయాలని ఆర్డీఓను కోరారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులందరూ బహుమతులను అందజేశారు. కార్యక్రమ అనంతరం వయోవృద్ధులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఆర్ఓ ఎం. ఏ. రషీద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్, డీ డబ్ల్యు ఓ ఉద్యోగులు సాయి, డిసిపివో కరిష్మా, చైల్డ్ లైన్ సమన్వయకర్త నర్సింలు, భారతి, సఖి కేంద్రం, వృద్ధాశ్రమం సిబ్బంది, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

## ఇసుక,మట్టి లభ్యత గురించి ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన ఇంజనీర్స్, కాంట్రాక్టర్స్, బిల్డర్స్ మరియు క్రెడాయి సభ్యులు



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల జిల్లాలో భవన నిర్మాణాల కోసం ఇసుక మట్టి తీవ్ర కొరత ఏర్పడిందని ఈ సమస్య వలన రన్నింగ్ లో ఉన్న నిర్మాణాలు,భవన నిర్మాణ కార్మికులు మరియు కొత్తగా ఇంటి నిర్మించుకునే వారందరూ తీవ్ర ఇబ్బందులు గురైతున్నారని ఇట్టి తీవ్రమైన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా జీవో నెంబర్ 168 మరియు గద్వాల టౌన్ మాస్టర్ ప్లాన్ సవరణల గురించి ఇంజనీర్స్, బిల్డర్స్, మరియు క్రెడాయ్ సభ్యులకు సభ్యుల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకొని భవిష్యత్ తరాలకు మంచి మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

సూర్య
www.suryaa.com



## ఘనంగా శ్రీ శక్తి దివాస్ కార్యక్రమం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆధ్వర్యంలో శ్రీ శక్తి దివాస్ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వందమంది చిన్నారి బాలికలు ఝాన్సీ లక్ష్మీబాయి వేశధారణలో గ్రామ ప్రధాన వీధులగుండా ర్యాలీగా ప్రదర్శన నిర్వహించి ఆకట్టుకున్నారు. తరువాత పాఠశాలలో 'సప్త శక్తి సంగం' పేరుతో ఏర్పాటుచేసిన సభలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగిని వ్యతిరేక పోరాట సమితి నాయకురాలు హాజమ్మ హాజరై మాట్లాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోందని, మహిళలు ఝాన్సీ, రుద్రమదేవి, జీజామాత వంటి మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య వక్తలుగా పాల్గొన్న రాజశ్రీ, హరిలత మాట్లాడుతూ కుటుంబజీవనంలో మహిళల పాత్ర ప్రధానమని, చిన్ననాటి నుంచే విలువలు, సంస్కారాలను నేర్పడం అవసరమని తెలిపారు. నేటి తరానికి సంస్కారంతో కూడిన విద్యా బోధన శిశుమందిరాల ద్వారానే సాధ్యమని గుర్తు చేశారు. మహిళలు ఉమ్మడి కుటుంబ జీవనాన్ని కాపాడుతూ సహనాన్ని అలవర్చుకోవాలని, స్వభాష, స్వదేశీ భావనను పెంపొందించుకోవాలని సూచించారు. ఝాన్సీ వేశధారణలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు ఎం.భాస్కర్, ఏ.రాములు, వెంకట్ నారాయణ, భీంరాజ్, రఘువీర్, శంకర్ గౌడ్, ప్రధానాచార్యులు విశాల్, రోషినప్ప, దేవిశ్రీ, కిషోర్, నర్సింహ, సాయి తదితరులు పాల్గొన్నారు

## విజేతలకు బహుమతులు అందజేత



**ఆత్మకూర్/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణాపురం గ్రామంలో బుధవారం కేజీబీవీ విద్యాలయం నందు ఆత్మకూరు పట్టణానికి చెందిన శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, సత్య సాయి శత జయంతి వేడుకల సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు క్యూజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు సేవాసమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు సూరంపల్లి రమేష్ ,వేణుగోపాల్ ,కురుమన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నేడు గురువారం ఎంపిక చేసిన 100 మంది బీదవారికి దుప్పట్లు పంపిణీ శ్రీ సత్యసాయి సేవా మందిరం, వాసవి కాలనీలో పంపిణీ చేయడం జరుగుతుందని సేవాసమితి సభ్యులు తెలిపారు.

## అయిజ మండలంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**ఐజ సూర్య న్యూస్:** జోగుళాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏఐసీసీ సెక్రటరీ, ఆలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, అయిజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురువ జయన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అయిజ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో, నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా, అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ దేశంలో మహిళా సాధికారిత కోసం ఎనలేని కృషి చేశారని, మహిళలు తమ సామర్థ్యాలను గుర్తించి పురుషులతో సమానంగా ఎదగాలని ఆమె తరచుగా చెప్పేవారని గుర్తు చేశారు.ఆమె పాలనలో దేశంలోని బడుగు బలహీన వర్గాలకు, పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఆమె ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.అయిజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురువ జయన్న మాట్లాడుతూ, దేశాభివృద్ధికి ఇందిరా గాంధీ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరా గాంధీ కి తమ నివాళులర్పించారు.

## వృద్ధ తల్లిదండ్రులను తమ పిల్లలు సరైన ఆలనా పాలన చేయకుంటే ఫిర్యాదు చేయాలి

### - జిల్లాలో త్వరలోనే ఓల్డ్ ఏజ్ హెూం ఏర్పాటుకు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**సూర్య, వనపర్తిప్రతినిధి:** జిల్లాలో ఎక్కడైనావృద్ధ తల్లిదండ్రులను తమ పిల్లలు సరైన ఆలనా పాలన నిర్వహించని పక్షంలో వెంటనే ఆర్డీవోకు ఫిర్యాదు చేయాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14567 కు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.ప్రపంచ వయవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వారోత్సవ ముగింపు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 12వ తేదీ నుండి వారం రోజులపాటు వనపర్తి జిల్లాలో వయోవృద్ధుల కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వయో వృద్ధులకు వారి హక్కుల పై అవగాహన కార్యక్రమాలు, ఆటల పోటీలు, చెస్, వాకథాం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.వయవృద్ధుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని గుర్తిస్తూ రాజ్యాంగంలో ఒక ఆర్టికల్లో పేర్కొనడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వము సీనియర్ సిటిజన్ యాక్ట్ తీసుకురావడం జరిగిందని,ఎవరైనా తమ తల్లిదండ్రులను పట్టించుకుంటే ఆర్డీఓ కు ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆర్డీఓ ఇచ్చిన తీర్పు నచ్చకుంటే కలెక్టర్కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. వనపర్తి జిల్లాలో ఆర్డీఓ ద్వారా 53 ఫిర్యాదులను పరిష్కరించి వృద్ధ తల్లిదండ్రులకు తమ పిల్లల నుండి ప్రతినెల పరిహారం ఇచ్చే విధంగా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.ఆర్డీఓ ఇచ్చిన తీర్పు నచ్చలేదని 5000 నెలకు చాలా ఎక్కువ మేము 1000 మాత్రమే ఇస్తాము అని కొంతమంది కుమారులు కలెక్టర్ కు అప్పీల్ చేసుకున్నట్లు తెలిపారు.అయితే ఆర్డీఓ 5000 ఇవ్వమని తీర్పు ఇస్తే తాను నెలకు 10000 ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.జిల్లాలో దాదాపు 23 వేల మందికి ప్రభుత్వం ద్వారా వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని,ఈ నెలలోనే 95 మందికి కొత్తగా పెన్షన్ మంజూరు చేసినట్లు తెలిపారు.వయో వృద్ధుల పెన్షన్ భార్యకు లేదా భర్తకు ఒకరికే ఇస్తారని ఒకవేళ పెన్షన్ పొందుతున్న దంపతుల్లో భార్య కానీ భర్త కానీ చనిపోతే వెంటనే దరఖాస్తు చేసుకొంటే మిగిలిన వారికి పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మధుమేహం ఉన్న వారికి రేటినోపతి వ్యాధి వల్ల దృష్టి కోల్పోయే ప్రమాదం ఉంటుందని అందువల్ల జిల్లాలోని మధుమేహం వ్యాధిగ్రస్తులకు ఉచితంగా దృష్టి కార్యక్రమం ద్వారా రేటినోపతి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్వరలో వయోవృద్ధులకు ఐ.డి.ఒసిలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి రేటినోపతి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.త్వరలోనే జిల్లా వయో వృద్ధులకు పౌష్టికాహారం,ఆరోగ్య సలహాలు ఇచ్చేందుకు ఓల్డ్ ఏజ్ హెూం ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.వయో వృద్ధులు ప్రతిరోజూ కనీస వ్యాయామాలు చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు.60 సంవత్సరాల వయస్సు దాటిన వారు వయో వృద్ధుల గుర్తింపు కార్డు పొందేందుకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని గుర్తింపు కార్డు పొందాలని సూచించారు.అనంతరం సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులను శాలువా, మెమెంటో లతో సన్మానం చేశారు. ఆటల పోటీల్లో విజేతలు అయిన వయో వృద్ధులకు ట్రోఫీలను అందజేసి సన్మానం చేశారు. అదనకు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డీఎస్పీ బాలాజీ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, సీనియర్ సిటిజన్ కమిటి సభ్యులు శంకర్ గౌడ్, నర్సింహులు గౌడ్, హమీద్, శంశోద్దీన్, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, ఖమర్ రెహమాన్ సైతం వయో వృద్ధుల సమస్యల పై మాట్లాడారు.కార్యక్రమంలో వయో వృద్ధులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను సవరించాలి - టియుసిఐ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్



**గోపాలపేట సూర్య:** కార్మికచట్టాలను సవరించి వెంటనే గజిట్లో ముద్రించాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి పి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశ నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన 73 కార్మిక చట్టాలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సవరించి గజిట్లో ముదిరించకుండా కార్మిక వర్గానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నట్లు ఆయన తెలిపారు కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ విధానాలు మార్చుకొని వెంటనే గజిట్లో 73 చట్టాలను ముద్రించాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల93 వేల మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తూ చాలీచాలని వేతనంతో అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తూ ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మిట్ చేస్తానని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను కనీసం హక్కులు చట్టాలు అమలు కాకుండా పెట్టుబడిదారులకు ఊడిగం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి బోయినపల్లి గణేష్ జిల్లా కోశాధికారి ఏదుట్ల కురుమయ్య ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జె కురుమయ్య నరేష్ కార్మికులు కురుమన్న రాజ్ కుమార్ నాగశేషి బాలరాజు కురుమూర్తి కోటయ్య తదితరులున్నారు.

## పెద్దకొత్తపల్లిలో టీఎస్‌యుటిఎఫ్ మండల మహాసభ

### - నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గౌస్ పాషా - ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ఆర్. కృష్ణ



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల మహాసభ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు %=%. కృష్ణ, ఉపాధ్యక్షురాలు %వీ%. రమాదేవి, డివిజన్ ఆడిటర్ నారాయణ, జిల్లా కార్యదర్శులు %ూ%. మహేష్ బాబు, %చీ%. చంద్రశేఖర్, %ఖ%. శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై ఉపాధ్యాయుల సమస్యలు, విద్యా రంగంలోని పరిస్థితులపై మాట్లాడారు.సమావేశంలో గత సంవత్సరంలో మండల టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన కార్యక్రమాలు, ఉపాధ్యాయుల సంక్షేమానికి చేసిన కృషి, ప్రభుత్వంపై నిర్వహించిన ఆందోళనలు, బడుల మౌలిక వసతులపై చేసిన చర్యలను విస్తృతంగా సమీక్షించారు. రాబోయే ఏడాది కోసం కార్యాచరణ ప్రణాళికను కూడా సభలో చర్చించి నిర్ణయించారు. అనంతరం మండల కమిటీ ఎన్నికలు నిర్వహించగా, గత సంవత్సరం పనిచేసిన కమిటీనే మరో ఏడాదికి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షుడు %=%. కృష్ణ వ్యవహరించారు. నూతన మండల కమిటీగా %వీణ%. గౌస్ పాషా మండల అధ్యక్షుడిగా, %ణ%. మల్లయ్య ప్రధాన కార్యదర్శిగా, %ూ%. ఆంజనేయులు గౌరవాధ్యక్షుడిగా, %ఖ%. సువర్ణ, %చీ%. రాజు ఉపాధ్యక్షులుగా, %ఎ%. లక్ష్మీపతి కోశాధికారిగా, %దీ%. పరమేశ్వర్ ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్గా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ మహాసభలో రబ్బాని, మహమూద్, కుర్మయ్య, మోతీరాం, రాంపాల్, పురేందర్, నందీశ్వర్, పున్న కృష్ణ, సింగోటం తదితర ఉపాధ్యాయ నాయకులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ బి.నరేందర్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉప్పేర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో నరేందర్ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలని తాసిల్దార్ వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో స్టోర్ రూమ్, వంట గదిని, నిల్వ ఉంచిన సన్న బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ బోర్డు ప్రకారం ఉందా అనే విషయాన్ని గమనించడంతో పాటు,ఆహార పదార్థాలు శుభ్రంగా నిల్వ ఉంచడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. విద్యార్థుల భోజనం కామన్ డైట్ ప్లాన్ మెనూ ప్రకారం ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారం, స్వచ్ఛత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ జరగాలని, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. వసతి గృహంలో పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడారు. మీరు చాలా దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి చదువుతున్నారని, మీ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వము అన్ని విధాలుగా వసతి, విద్య, ఆహారం, తదితర సౌకర్యాలను కల్పిస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సరైన విధంగా వినియోగించుకొని కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. స్వయంగా విద్యార్థుల హాజరును పరిశీలించి,విద్యార్థుల హాజరు శాతం వంద శాతం ఉండేలా చూడాలని స్పష్టంగా సూచించారు. సక్రమంగా హాజరు కాని వారినీ తొలగించి వారి స్థానంలో కొత్త వారిని చేర్చుకోవాలని సూచించారు. తనిఖీలో భాగంగా తాసిల్దార్ వంట చేసే వారికి పలు సూచనలు తెలియజేశారు.

## బాల్య వివాహాల నిర్మూలన సమిష్టి బాధ్యత : కలెక్టరు సిక్తా పట్నాయక్



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన అందరూ సమిష్టిగా కృషి చేసి బాల్య వివాహారహిత జిల్లాగా నారాయణపేటను మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మహిళాభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ-జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా బాలల రక్షణ పట్ల, వారి విద్య, సంరక్షణ, ఎదుగుదల, జిల్లా ఆకృతిని ప్రతిబింబించేలా రూపొందించిన లోగోను కలెక్టర్ తనఛాంబర్‌లో బుధవారం ఆవిష్కరించారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరూ సహకరించాలని, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను క్షేత్రస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. అదనపు కలెక్టర్లు సంచిత్ గాంగ్వర్, శ్రీను, ఆర్డిఓ రామ్ చందర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, డీపీఆర్వో రషీద్, భగీరథ ఈఈ రంగా రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీధర్, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, జిల్లా బాలల సంరక్షణ అధికారిని కరిష్మా పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలి : మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



**మహబూబ్నగర్ సూర్య ప్రతినిధి :** జాతీయస్థాయిలో గో గేమ్ జూనియర్ సబ్ జూనియర్ పోటీలలో విజే తలుగా నిలవాలని మూఢ చైర్మన్ కె లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరిగే సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ గో గేమ్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే తెలంగాణ జట్టు ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో క్రీడాకారులు తనలో ఉన్న క్రీడల నైపుణ్యాలను కనబరిచి జాతీయ స్థాయి పోటీలలో విజేతలు నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గో గెమ్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షకీల్ అహ్మద్, మహబూబ్ నగర్ జిల్లా గో గేమ్ కార్యదర్శి అఫ్రోజ్ లు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సబ్-జూనియర్ విభాగంలో...మేహమ్మద్ సోఖాన్ గుర్దన్, సి.టి. లలితేష్ జూనియర్ విభాగంలో... పి. రాహుల్, ఛేతన్ చంద్ర సీనియర్ విభాగంలో... పి. రాజేష్, సబావత్ వర్షిత్ లు ఎంపికయ్యారు.

# ప్రతిపక్షంలో బీసీ, అధ్యక్ష పదవీలో దళిత నాయకుడిని కూర్చోబెట్టే దమ్ము కేటీఆర్‌కు ఉందా..?

- అవినీతి పరుల పేర్లను బయటపెట్టిన కల్వకుంట్ల కవిత
- నోరు మెదుపని అవినీతి తిమింగలాలు
- జీవోలు సరే మరి నిధులు ఎందుకు కేటాయించలేదు
- వనపర్తిలో రెండేళ్ల అభివృద్ధి పనులపై శ్వేతా పత్రంకు మేము సిద్ధం
- పదేళ్ల మీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రంతో చర్చకు రండి
- సవాలు విసిరిన వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ప్రతిపక్ష నాయకుడి స్థానంలో బీసీ నాయకుడిని, అలాగే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవిలో దళిత నాయకుడిని కూర్చోబెట్టే దమ్ముందాని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సవాల్ విసిరారు.బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దాదాపు 10,688 మందికి సీఎంసహాయనిధి, కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్, ఎల్ఓసీ లబ్దిదారులకు మొత్తం రూ.64,32,04.598 విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి కట్టుబడి ఉందని, అభివృద్ధి లో మహిళలను భాగస్వాములను చేశామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో సీఎం, మంత్రులు శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, కాలవలు, తదితర అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు మొదలయ్యాయని తెలిపారు.పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనపై శ్వేత పత్రం విడుదల చేయాలన్న తన డిమాండ్ కు బీఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో 23 నెలల కాంగ్రెస్ పాలనలో తాను ఎక్కడ అవినీతికి పాల్పడలేదని, ఎక్కడ తప్పు జరిగిన నాదృష్టి తీసుకొస్తే.. సరిదిద్దుకుంటామన్నారు. ప్రజల డబ్బులు ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన సుమారు రూ.8 వేల కోట్ల అప్పు కు మిత్తి కట్టుకుంటూ, తాము ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలుచేస్తామన్నారు.భవిష్యత్ లో ప్రజల ఆశీస్సులుతో రానున్న 15 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీలో పెద్దపెద్ద అవినీతి తిమింగలాలు ఉన్నాయని స్వయాన కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత పేర్లు బయటపెట్టిన ఇప్పటివరకు తేలు కుట్టిన దొంగల్లాగా ఏ ఒక్కరు కూడా నోరు మెదపలేదని,అలాంటి అవినీతి తిమింగలాలు నేడు ప్రజల మధ్యన నీతులు వల్లించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు నేడు కొందరు నాయకులు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగునీరు అందించామని గొప్పలు చెప్పుకుంటూ వారి పేర్లను మార్చుకోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కళాకారులను కష్టాలకు గురిచేస్తే, ప్రజాకవి గద్దర్, అందెశ్రీ లాంటి మహానుభావులకు ప్రభుత్వపరమైన గౌరవ మర్యాదలను అందిస్తూ వారి కీర్తిని నలు దిక్కుల చాటినా ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బుల్డోజర్ పాలన జరుగుతుందని ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మొన్నటి ఎన్నికలు నిరూపించాయనీ ఎమ్మెల్యే తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో ఏదైనా బంధు ప్రీతితో వేరే వాళ్లకు అవకాశం కలిపిస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారే తప్ప వారి వల్ల జరిగేదేమీ ఉండదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ య్య, శంకర్ నాయక్, తిరుపతయ్య గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు. సత్యం సాగర్, బ్రహ్మం, నాయకులు లక్కాకుల సతీష్, రఘుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని, పారదర్శకంగా పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంతవరకు ఎన్ని పూర్తి అయినవి, ఎన్ని పూర్తిక కాలేదో ఇడ్ల వివరాలు అధికారులు అడిగారు, త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు, ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలి

- రైతులు మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలి
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉప్పునుంతల నిర్వహణలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, చైర్మన్ సత్తు భూపాల్ రావు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత మల్లేష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, "ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి, ఏ గ్రేడ్ వరి 2389, బి గ్రేడు 2369 ప్రభుత్వ మద్దతు ధరను మరియు బోనస్ 500 రూపాయలు పొందాలి అని పేర్కొన్నారు .రైతు లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేంద్రాలు పారదర్శకంగా పనిచేయాలి" అని అధికారులు ఆదేశించారు. గ్రామీణ రైతుల ప్రయోజనాల కోసం ప్రభు త్వం తీసుకుంటున్న పలు చర్యలను ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రఘునాథ్ రావు, సూపరింటెండెంట్ మధు, వ్యవసాయ అధికారి రమేష్ నాయక్, పిఏసిస్ సీఈవో రవీందర్ రావు, మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిప్పర్తి నర్సింహారెడ్డి,మాజీ జెడ్పీటీసీ ప్రతాపరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి,లక్ష్మీనారాయణ,



గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, రాత్లవత్ కృష్ణ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు మద్ది తిరుపతయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మెడమోని భాస్కర్, ఇంచార్జి శేఖర్ గౌడ్, డైరెక్టర్లు ఆలూరి శ్రీనివాసులు, సురం నారాయణరెడ్డి, మేకల సురేష్, మాజీ ఎంపీటీసీ డొంక మల్లమ్మ, రామచంద్రయ్యతో పాటు పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757